01ATP03_01ATP03.qxd 03-06-2023 PM 11:05 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
ఆదివారం 04 జూన్ 2023 పేజీలు : 04

ఇళ్ల నిర్మాణ లక్ష్యం సకాలంలో పూర్తి చేయాలి

- సత్యసాయి జిల్లా కలెక్టర్ టి.అరుణ్‌బాబు

లబ్దిదారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ టి.అరుణ్‌బాబు, తదితరులు

సోమందేపల్లి, జూన్ 3 ప్రభాతవార్త

పేదలందరికీ ఇళ్లకింద జగనన్న హౌసింగ్ లే ఔట్లలో ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి కేటాయించిన లక్ష్యాన్ని సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ టి.అరుణ్‌బాబు సంబందిత అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం సోమందేపల్లి మండలంలోని చాకర్లపల్లి, నక్కలగుట్ట జగనన్న హౌసింగ్ లే ఔట్లను పెనుకొండ సబ్‌కలెక్టర్ కార్తిక్‌తో కలిసి ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు కార్యక్రమం కింద జగనన్న హౌసింగ్ లే ఔట్లను ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలన్నారు. చాకర్లపల్లి వద్ద 601 ఇళ్లు మంజూరు కాగా మొత్తం ఇళ్లకు మ్యాపింగ్, జియో ట్యాగింగ్, లబ్దిదారుల రిజిస్ట్రేషన్ పూర్తి అయిందని బిలో బేస్‌మెంట్ స్థాయిలో 28 ఇళ్లు ఉండగా, బేస్‌మెంట్ స్థాయిలో 307, ఆర్ఎల్ స్థాయిలో 73, ఆర్‌సి స్థాయిలో 7 ఉన్నాయని, ఇళ్ల నిర్మానాలను వేగవంతం చేయాలన్నారు. అలాగే నక్కల గుట్ట జగనన్న హౌసింగ్ లే ఔట్‌లో 61 ఇళ్లు మంజూరు కాగా బిలో బేస్‌మెంట్ స్థాయిలో 5, బేస్‌మెంట్ స్థాయిలో 29, ఆర్ఎల్ స్థాయిలో 3, మరో 24 ఇళ్ల నిర్మాణాలు పూర్తి అయినట్లు అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. ఇళ్ల నిర్మాణాలపై లబ్దిదారులకు అవగాహన కల్పించి ఇళ్ల నిర్మాణాల్లో వేగవంతం చేయాలన్నారు. అలాగే లే ఔట్లలో తాగునీరు, విద్యుత్ సరఫరా వంటి మౌలిక సదుపాయలు కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి చంద్రమౌలిరెడ్డి, పిఆర్ ఈఈ మురళీ, హౌసింగ్ డిఇ శివకుమార్‌నాయక్, ఏఈ నారాయణరెడ్డి, ఇన్‌చార్జ్ తహశీల్దారు సౌజన్య లక్ష్మి, ఈఓఆర్డి నాగరాజు, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ శ్రీనివాసులు, విద్యుత్ శాఖ అధికారులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు తదితరులు ఉన్నారు.

కులమే కొలమానం..జాప్యానికి కారణమా..?

పేదల పంపిణీకి నోచుకోని ఇళ్ల స్థలాలు

తాడిపత్రి, జూన్3, ప్రభాతవార్త

సాక్షాత్తు రాష్ట్ర శాసన రాజధాని అమరావతిలోనే కులాలకు అతీతంగా నిరుపేద వర్గాలకు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఇళ్ల స్థలాలు పంపిణీ చేస్తుంటే గ్రామీణ ప్రాంతమైన యాడికి మండలంలో కొందరు నాయకులు కులమే కొలమానం కావాలని పట్టు పడుతుండటం విడ్డూరంగా ఉంది. యాడికి మండలం రాయలచెరువులో నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు పథకం కింద ఎంపిక చేసిన లబ్దిదారులకు అష్టకష్టాలు తప్పడం లేదు. మొదట ఎంపిక చేసిన స్థలానికి పట్టాలిచ్చిన తర్వాత కోర్టు చిక్కులు ఎదురవడంతో మూడేళ్లుగా లబ్ధిదారులకు ఎదురు చూపులు తప్పడం లేదు. అధికారులు ఆపసోపాలు పడి జాతీయ రహదారి పక్కన విలువైన ఈతవనం పోరంబోకు స్థలాన్ని ఎంపిక చేసి అన్ని అడ్డంకులు తొలగించారు. నేల చదును చేసి లబ్ధిదారులకు లాటరీ పద్ధతిన స్థలాలను ఎంపిక చేయడమే మిగిలింది. కానీ నేల చదునుకు నిధుల లేమి ఉందని అధికారులు చెబుతున్నా అసలు కారణం అది కాదనే వాదనలు వినిపిస్తున్నాయి. కొందరు నాయకులు కులాల ప్రాతిపదికన లబ్ధిదారులకు వేరు వేరుగా ఇళ్ల స్థలాలు కేటాయించాలని రెవెన్యూ అధికారులపై ఒత్తిడి చేస్తుండటంతో అధికారులు తలలు పట్టుకుంటున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఎంపిక చేసిన 118 మంది లబ్ధిదారుల్లో 86 మంది బీసీలు, 16 మంది ఓసీలు, 13 మంది ఎస్సీలు, ముగ్గురు ఎస్టీలు ఉన్నారు. ఇంకా 60 మందికి పైగా దరఖాస్తు చేసుకున్న అర్హులున్నారు. వీరిని లాటరీ పద్ధతినగాకుండా కులాలవారీగా ఎంపిక చేసి స్థలాలు ఇవ్వాలని కొందరు నాయకులు పట్టుపడుతుండటం విమర్శలకు దారితీస్తోంది. నేల చదునుకు నిధుల కొరత వెంటాడుతుండటంతో జాప్యానికి దీన్ని సాకుగా చూపి ఇళ్ల స్థలాల కేటాయింపును ఎప్పటికప్పుడు వాయిదా వేస్తుండటంతో లబ్ధిదారుల్లో అసహనం వ్యక్తమవుతోంది. దీనిపై తహసీల్దార్ అలెగ్జాండర్‌ను వివరణ కోరగా కులాల ప్రాతిపదిక మా దృష్టికి రాలేదని, లేఔట్ నమూనాను తయారు చేయించి లాటరీ పద్ధతిన లబ్ధిదారులకు ఫ్లాట్లను కేటాయించాలని కింది స్థాయి అధికారులను ఆదేశించామని, త్వరలోనే ఆ ప్రక్రియను పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

భరోసా కోసం అన్నదాత నిరీక్షణ

- సీఎం బటన్ నొక్కినా రైతుల ఖాతాలకు జమకాని భరోసా సొమ్ము
- వేల మంది రైతులు ఎదురుచూపు.. నగదు రాక బ్యాంకుల చుట్టూ ప్రదక్షిణ
- భరోసా స్టేటస్ పేమెంట్ ప్రాసెసింగ్ చూపుతున్న వైనం
- ఇంకెన్నాళ్లు.. ఎదురు చూడాలి
- చేతిలో చిల్లి గవ్వ లేక అన్నదాతల అవస్థలు వర్ణణాతీతం

పత్తికొండలో వైఎస్ఆర్ రైతు భరోసా మెగా చెక్కును లాంఛనంగా ప్రారంభిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ (ఫైల్ ఫోటో)

కదిరి, జూన్ 3 ప్రభాతవార్త

రైతు సంక్షేమమే వైకాపాప్రభుత్వ ధ్యేయం. చెప్పిన దానికంటే రైతులకు రెండింతలు సహాయం చేస్తున్నామని స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కర్నూలు జిల్లా పత్తికొండలో చెప్పిన మాటలు ఇవి. డిపిటి పద్ధతి ద్వారా నేరుగా రైతుల ఖాతాలకు భరోసా సొమ్ము జమా అవుతుందని తెలిపారు. అయితే ఈ నెల 1వ తేదిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బటన్‌నొక్కినా నేటికీ మూడు రోజులు అవుతున్నా రైతుల ఖాతాలకు డబ్బులు జమా కాకపోవడంతో వేలాది మంది అన్నదాతలు లబోదిబో మంటున్నారు. ఎందుకు జమా కాలేదో అర్థం కాక ఆందోళన చెందుతున్నారు. రాష్ట్రప్రభుత్వం ఖరీఫ్ సీజన్ ముందు అర్హులైన ఒక్కొ రైతుకు 5,500 రూపాయలచొప్పున బ్యాంకు ఖాతాల్లో జమా అవుతుందని తెలిపారు. ఈ మేరకు ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి కర్నూలు జిల్లా పత్తి కొండలో ఈ నెల 1వ తేదిన బటన్ నొక్కారు. ఆ వెంటనే డబ్బులు బ్యాంకు ఖాతాలకు జమా కావాల్సి ఉండగా జమా కాలేదు. దీంతో మరుసటి రోజు డబ్బులు పడతాయని అంతా భావించారు. కానీ ఇప్పటికీ వేలాది మంది అన్నదాతలకు డబ్బు అందలేదు. దీంతో వారంతా బ్యాంకుల చుట్టు తిరుగుతున్నారు. అక్కడేమో తమకు సమాచారం లేదని, డబ్బులు గురించి అడగవద్దంటూ బ్యాంకు సిబ్బంది తెలుపుతున్నారని, అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

2,75,331 మంది రైతులకు జమా కాలేదు :

శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా వైఎస్ఆర్ రైతు భరోసా పథకం కింద 2,75,331 మంది రైతులను అర్హులుగా ప్రకటిస్తూ వ్యవసాయ శాఖ అధికారులు ఆర్‌బికె కేంద్రాల్లో జాబితాను ఉంచారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి ఖరీఫ్ సీజన్ ముందు మొదటి విడత కింద మొత్తం రైతులకు 151.15 కోట్లు కేటాయించారు. ఒకవైపు రాష్ట్రప్రభుత్వం సబ్సిడితో విత్తన వేరుశనగ కాయలను పంపిణీ చేస్తున్నారు. కొండంత ఆశతో భరోసా సొమ్మును సకాలంలో వస్తుందన్న అన్నదాతల ఆశలు ఆవిరయ్యాయి. చేతిలో చిల్లి గవ్వ లేక, సబ్సిడి విత్తన వేరుశనక్కాయలను కొనుగోలు చేయలేని దుస్థితిలో వారు ఉన్నారు. ఎక్కడ తమ ఖాతాలకు నగదు జమా అయిందో అంటూ తెలుసుకోవడానికి బ్యాంకుల చుట్టూ అన్నదాతలు ప్రదక్షిణలు చేస్తున్నా ప్రయోజనం లేకపోవడంతో వ్యవసాయ కార్యాలయాల వద్దకు పరుగులు తీస్తున్నారు. ఆ శాఖ అధికారులు మాత్రం తమ చేతుల్లో ఏమీ లేదని అర్హత జాబితాలో మీ పేరు ఉందంటూ తెలుపుతున్నారు. ఇప్పటికే రైతుల ఒత్తిడిని వ్యవసాయ అధికారులు జిల్లా ఉన్నతస్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లగా వారంరోజుల్లోపు రైతుల ఖాతాలకు నగదు జమా అవుతుందని, అప్పటి వరకు రైతులకు సర్దిచెప్పండని సలహా ఇస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.

మూడు రోజులైనా రైతుఖాతాకి జమాకాని భరోసా సొమ్ము :

24 గంటల్లో రైతుల ఖాతాలకు నేరుగా వైఎస్ఆర్ రైతు భరోసా సొమ్ము జమా అవుతుందని అధికార పార్టీ నాయకులు పదేపదే ప్రకటనలు ఇస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో అందుకు భిన్నంగా ఉందన్న ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఈ నెల 1వ తేదిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కర్నూలు జిల్లా పత్తికొండలో మొదటి విడత 5,500 రూపాయలను విడుదల చేశారు. దాదాపు నాలుగు రోజులు గడుస్తున్నప్పటికీ శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా రైతు ఖాతాకు జమా కాలేదని రైతులు వాపోతున్నారు.

పేమెంట్ అండర్ ప్రాసెసింగ్ :

వైఎస్ఆర్ రైతు భరోసా సొమ్ము పడిందో లేదో తెలుసుకోవడానికి వ్యవసాయ అధికారులు లింక్‌ను ఏర్పాటు చేశారు. ఆ లింక్‌లో రైతు ఆధార్ నెంబర్ ఎంటర్ చేయగానే పేమెంట్ అ ండర్ ప్రాసెసింగ్ అని చూపుతోందని పలువురు రైతన్నలు తెలుపుతున్నారు. ఖరీఫ్ సీజన్‌లో ప్రభుత్వం అం దజేసే సొమ్ముతోపాటు మరికొంత సమ్మును అప్పు చేసి వ్యవసాయం చేసుకుందామన్న అన్నదాతలు భరోసా సొమ్ము రాకపోవడంతో దీగాలు చెందుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సకాలంలో రైతులకు భరోసా సొమ్ము అందే విధంగా చొరవ తీసుకోవాలని పలువురు రైతన్నలు కోరుతున్నారు.

రైతు భరోసా సొమ్ము జమాకాలేదు :
జీలాన్ (రైతు, ఓడిసీ మండలం)

ప్రభుత్వం అందజేస్తున్న రైతు భరోసా సొమ్ము తమ ఖాతాకు జమా కాలేదని ఓబులదేవర చెరువు మండల కేంద్రానికి చెందిన రైతు జీలాన్ తెలిపారు. పేమెంట్ స్టేటస్ చూసుకోవడానికి వెబ్‌సైట్‌లో ఆధార్ ఎంటర్ చేయగా అండర్ ప్రాసెసింగ్ అని చూపెడుతోందని తెలిపారు. ప్రభుత్వం స్పందించి తమ ఖాతాలకు రైతు భరోసా సొమ్ము జమా అయ్యే విధంగా చొరవ తీసుకోవాలి.

ప్రభుత్వం ఆదుకోవాలి :
చెండ్రాయప్ప (పొట్లవాండ్ల పల్లి, అమడగూరు మండలం)

ప్రభుత్వం అందజేస్తున్న వేరుశనగ బస్తాలను కొనుగోలు చేయడానికి చేతిలో చిల్లిగవ్వ లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ప్రభుత్వం కొండంత భరోసాతో అందజేస్తున్న భరోసా సొమ్ము తమ ఖాతాలకు జమా కాలేదని, ప్రభుత్వం స్పందించి సకాలంలో జమా చేస్తే సబ్సిడితో అందజేస్తున్న వేరుశనగ బస్తాలను కొనుగోలు చేసి వ్యవసాయం చేస్తామని అమడగూరు మండల పరిధిలోని చెండ్రాయప్ప తెలిపారు.

విద్యతోనే జ్ఞాన సముపార్జన

- బాలాజీ విద్యా సంస్థలు చైర్మన్ పల్లె కిషోర్

మాట్లాడుతున్న శ్రీబాలాజీ విద్యా సంస్థలు చైర్మన్ డా.పల్లె కృష్ణ కిషోర్, కాలేజ్ దినోత్సవంలో పాల్గొన్న పల్లె కృష్ణ కిషోర్, పల్లె సిందూర

అనంతపురం, జూన్ 3 ప్రభాతవార్త బ్యూరో

నేటి ఆధునిక ప్రపంచంలో ప్రతి విద్యార్థికి నిరంతరం జ్ఞాన సముపార్జన అవసరమని, నూతన సాంకేతికతను వినోదంతోపాటు తమలోని నైపుణ్యాలను అభివృద్ధి పరుచుకోవటానకి కూడా విద్యార్థులు కృషి చేయాలని, శ్రీబాలాజీ విద్యా సంస్థలు చైర్మన్ డా.పల్లె కృష్ణ కిషోర్ పేర్కొన్నారు. సోమవారం నగరంలోని పివికెకె డిగ్రీ, పిజి కళాశాలలో శనివారం నాడు కళాశాల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.వై.మునికృష్ణారెడ్డి అధ్యక్షత వహించగా చైర్మన్ పల్లె కృష్ణ కిషోర్‌తోపాటు, ట్రెజరర్ పల్లె సింధూరరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ.. విద్యార్థి దశలోనే చక్కని నడవడికలు నేర్చుకోవాలని, ప్రతి విద్యార్థి ఒక లక్ష్యంతో డిగ్రీ విద్యను అభ్యసించాలని, ఎవరైతే కేవలం పరీక్షలు పాస్ అవ్వడం కోసం కాకుండా తన విద్య సమాజానికి ఏ విధంగా ఉపయోగపడగలదు అనే కోణంలో ఆలోచించగలుగుతారో ఇలాంటి వారి వల్లే అనేక రకాలైన గొప్ప ఆవిష్కరణలు ఉద్భవించాయని తెలిపారు. కాగా ఈ వేడుకల్లో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించారు. తొలుత ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో బాలాజీ డిఎడ్ కళాశాల ప్రిన్సిపాల్ వీర ప్రకాష్, ఏఓలు ధనుష్, ఉస్మాన్ అధ్యాపకులు పాల్గొన్నారు.

రైతు గర్జన సభతో ప్రభుత్వం మెడలు వంచుదాం

- జూన్ 21న జిల్లా కలెక్టరేట్‌కు తరలిరండి
- సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్

మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్

అనంతపురం, జూన్ 3 ప్రభాతవార్త బ్యూరో

హెచ్ఎల్‌సీని ఆధునీకరించాలని హంద్రీనీవా కాలువ వెడల్పుతోపాటు మరో సమాంతర కాలువ నిర్మాణాలు చేపట్టాలని కర్ణాటకలో అప్పర్‌భద్ర నవలి ప్రాజెక్టుల నిర్మాణాలు నిలిపివేయాలనే డిమాండ్లతో రైతు గర్జన సభను నిర్వహిస్తున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ నీలం రాజశేఖర్‌రెడ్డి భవన్‌లో ఆ పార్టీ నాయకులతో కలిసి విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. జిల్లాలో అకాల వర్షాలతో రైతులు పూర్తిగా పంటలు నష్టపోయారని వారిని అన్ని విధాలా ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని జాఫర్ అన్నారు. కోట్ల రూపాయల వరకు పంట నష్టం జరిగితే ఇప్పటికీ పరిహారం అందలేదని తీవ్రంగా మండి పడ్డారు. రైతుకు గిట్టుబాటు ధర కల్పించాలని, పంటరుణ మాఫీ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై సిపిఐ రైతు సంఘం ఆధ్వర్యంలో 8 నియోజకవర్గాల్లో ముప్పై మండలాల్లో ఈ నెల 10 నుంచి 20 వరకు రైతు గర్జన ప్రచార జాతా చేపట్టినట్లు తెలిపారు. అనంతరం 21న జిల్లా కలెక్టర్ ఎదుట రైతులు ప్రజలు మమేకంతో రైతు గర్జన సభను నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

కసాపురంలో సిపిఐ శిక్షణా తరగతులు :

గుంతకల్లు నియోజకవర్గ పరిధిలోని కసాపురంలో ఈ నెల 6, 7 తేదీల్లో పార్టీ శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు జాఫర్ తెలిపారు. క్రియాశీలక కార్యకర్తలకు సైద్దాంతిక, రాజకీయ పరమైన అంశాలపై అవగాహన కల్పించేందుకు సిపిఐ నిర్ణయించిందని అన్నారు.

రైల్వే అధికారుల నిర్లక్ష్యంతోనే ప్రమాదం..

ఔరా నుంచి చెన్నై వెళ్తున్న రైలు ప్రమాదంలో మరణించిన వారికి కేంద్ర ప్రభుత్వం 25 లక్షల ఎక్స్ గ్రేషియో ప్రకటించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ డిమాండ్ చేశారు. రైల్వే అధికారుల నిర్లక్ష్యంతోనే ఒకే ట్రాక్‌లో మూడు రైళ్లు రావడంతో ప్రమాదం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు 200 మంది చనిపయారని వారికి భారత కమ్యునిస్టు పార్టీ ప్రగాఢ సానుభూతి తెలియజేస్తోందనా న్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శిలు నారాయణస్వామి, మల్లికార్జున, కార్యవర్గ సబ్యులు పెద్దయ్య, నారాయణస్వామి, కేశవరెడ్డి, గోపాల్,శ్రీరాములు, లింగమయ్య, రాజేష్‌గౌడ్, గిరిజన సమాఖ్య రామాంజినేయులు, ఎఐటియుసి మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

..సేవా కార్యక్రమాలు చేపట్టండి

- టిడిపి శ్రేణులకు మాజీ మంత్రి రిటాల సునీత పిలుపు - పలు సేవా కార్యక్రమాలలో పాల్గొన్న మాజీ మంత్రి

టిడిపి పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలతో మాజీమంత్రి పరిటాల సునీత

4లో..

శంకరనారాయణ దమ్ముంటే పోలీసులు లేకుండా నియోజకవర్గంలో తిరగగలవా

- జ్యుడిసియల్ ఎంక్వయిరీకి నువ్వు సిద్దమా శంకర నారాయణ
- నాకు వచ్చిన ఆఫర్ వద్దంటేనే నీకు టికెట్ వచ్చింది - మాజీ ఏంపి నిమ్మల క్రిష్టప్ప

అభివృద్ధి చూసి ఓర్వలేకే ప్రభాకర్‌చౌదరి అసత్యాలు

- నగర మేయర్ మహ్మద్ వసీం

వివరాలు 4లో...

02ATP27_02ATP27.qxd 03-06-2023 PM 10:12 Page 1

కంచుకోటను బద్దలు కొట్టే శక్తి ఇక్బాల్‌కే ఉంది

- ఇక్బాల్‌కే ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలి
- ఇక్బాల్ సామాజిక సేవను అధిష్టానం గుర్తించాలి
- ప్రెస్‌మీట్‌లో వైసిపి ప్రజాప్రతినిధులు, కార్యకర్తల డిమాండ్

ఇక్బాల్‌కే ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలని కోరుతూ జై జగన్ అంటున్న వైసిపి నేతలు

చిలమత్తూరు, జూన్ 3 ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ కంచుకోటగా వున్న హిందూపురంలో ఈ సారి వైసిపి జెండా ఎగురవేసి కంచుకోటను బద్దలు కొట్టగల శక్తి పురం వైసిపి ఇన్‌చార్జ్, ఎంఎల్‌సి మహమ్మద్‌ఇక్బాల్‌కే వుందని చిలమత్తూరు మండల జెడ్‌పిటిసి అనూష, ఎంపిటిసి జగన్, సీనియర్ నాయకులు నాగరాజు యాదవ్, రాజారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, చిలమత్తూరు సర్పంచు సంధ్యలతో పాటు మిగిలిన ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు పేర్కొన్నారు. శనివారం చిలమత్తూరులోని సోసైటీ కార్యాలయం ఆవరణలో మండలంలోని వైసిపి నాయకులు విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైసిపి నాయకులు మాట్లాడుతూ ఇటీవల ఇక్బాల్‌కు కాదని మరొకరికి టికెట్ ఇస్తారని వస్తున్న వదంతులపై వైసిపి నాయకులు తమదైనశైలిలో స్పందించారు. 2019లో కేవలం 20 రోజుల కాల వ్యవధిలో టికెట్ కేటాయించడంతో ఓడిపోవడం జరిగిందన్నారు. గడిచిన నాలుగేళ్లలో పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, కులమత జాతి వర్గ బేధం లేకుండా కష్టం, సమస్య అని ఇంటి కెళ్లిన ప్రతి ఒక్కరికి పార్టీలకు అతీతంగా సేవ చేసి రాజకీయ కక్ష్యసాధింపు చర్యలేకుండా నియోజకవర్గ ప్రజల్లో ఒక మంచి వ్యక్తిగా చెరగని ముద్ర వేసుకున్న ఏకైక ప్రజానాయకునిగా ఇక్బాల్ గుర్తింపు పొందారన్నారు. గత ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచి హైదరాబాద్‌కే పరిమితమైన ప్రజా సమస్యలు బాలకృష్ణ గాలికి వదిలేసి ఇక్బాల్ మాత్రమే పురంలో కరోనా సమయం నుండి మకాం వేసి ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ తనకంటూ పురం నియోజకవర్గంలో గెలుపు కోసం క్యాడర్ నిర్మించుకున్న వ్యక్తి ఇక్బాల్ అన్నారు. కొందరు నాయకులు గత ఎన్నికల్లో సహకరించకపోవడంతోనే ఇక్బాల్ ఓటమికి కారణమని ఆరోపించారు. గత స్థానిక లోకల్‌బాడీ ఎన్నికల్లో మెంబర్లు, ఎంపిటిసిలు, సర్పంచులు ఇలా మున్సిపాలిటీలో విజయాలు సాధించి పార్టీ ఉనికిని కాపాడిన వ్యక్తి ఇక్బాల్ అన్నారు. కొందరు చేస్తున్న ఆరోపణలు అర్థరహితమని, మైనార్టీలతో పాటు అన్ని సామాజిక వర్గాల నుండి అభిమానం పొందుతున్న ఇక్బాల్ ప్రజాసేవను మరోమారు అధిష్టానం గుర్తించి రాబోవు ఎన్నికల్లో ఇక్బాల్‌కు ఎమ్మెల్యే టికెట్ కేటాయిస్తే గెలిపించి గెలుపును సిఎంకు బహుమతిగా ఇస్తామని, ఇక్బాల్ వెంటే తమ రాజకీయ ప్రయాణం వుంటుందన్నారు. జగనన్నే మా నమ్మకం, ఇక్బాల్ నమ్మకం అని నినాదాలు చేశారు. ఇప్పటికైనా ప్రజాధరణ కలిగిన ఇక్బాల్‌కే పురం అసెంబ్లీ టికెట్ కేటాయించాలని అధిష్టానానికి విజ్ఞప్తి చేస్తున్నట్లు వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు జబి, నరసింహారెడ్డి, బాబేనాయక్, బయన్న, శ్రీనివాసులు, వీరన్న, రాజేంద్రరెడ్డి, రాఘవేంద్రరెడ్డి, ఇర్షాద్, కొండప్ప, నైముల్ల, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

దళితుల కోసం కేటాయించిన భూమి దళితులకే అందేలా చర్యలు చేపట్టాలి

- ఏపి ఎమ్మార్పిఎస్ కళ్యాణదుర్గం తాలూకా కమిటీ నేతల డిమాండ్

అధికారులకు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం టౌన్, జూన్ 3 ప్రభాతవార్త : ఏపి ఎమ్మార్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు దాసరి సువర్ణ రాజు ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు గుత్తి అంజన్ ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు గుబనపల్లి నాగరాజు సూచనల మేరకు దళితుల భూ సమస్య పరిష్కారం కోసం రెవెన్యూ అధికారులకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. వివరాల్లోకి వెళితే.. ఏపి ఎమ్మార్పిఎస్ కళ్యాణదుర్గం తాలూకా అధ్యక్షులు పాలవాయి సుదాకర్ మాట్లాడుతూ.. అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గం, శెట్టూరు మండల పరిధిలోని బొచ్చుపల్లి గ్రామంలో 12 సంవత్సరాల కిందట ప్రభుత్వం నివాస స్థలం లేని దళితుల కోసం గ్రామంలోని 40-2 సర్వే నెంబరు గల భూమిలో దళితులకోసం ఇళ్లస్థలాలు కేటాయించింది. అయితే అదే గ్రామంలో ఉన్నటువంటి కొందరు అగ్రవర్ణాల వారు రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌లోని కొందరు ఉద్యోగస్తులను తమ అధికారబలంతో బడ్జుబలంతో లోబరుచుకుని స్థలాలను దళితులకు అందనీయకుండా కుట్రలు చేస్తున్నారు. కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. వారి కుట్రలకు పోలీసు శాఖ వారు కూడా మద్దతుగా నిలవడం ఇక్కడ ఆశ్చర్యం కలిగించే విషయం. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి దళితులకు కేటాయించిన భూములు దళితులకే అందేలా తక్షణం చర్యలు చేపట్టాలని కోరుతూ కళ్యాణదుర్గం పట్టణంలోని రెవెన్యూ డివిజన్ ఆఫీస్‌లో అధికారులకు వినతిపత్రం అందించారు. ఉన్నతాధికారులు తక్షణం స్పందించి న్యాయం చేయాలని కోరుకుంటున్నామన్నారు. లేని పక్షంలో మా రాష్ట్ర అధ్యక్షులు దాసరి సువర్ణరాజు ఉద్యమ బాటలో, ఉద్యమాలకు సైతం వెనకడబోమని ఈ సందర్భంగా ఎమ్మార్పిఎస్ తాలూకా అధ్యక్షుడు పాలవాయి సుధాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో శెట్టూరు మండలం ఇన్‌చార్జ్ బొచ్చుపల్లి చిన్న మారన్న హనుమంతరాయుడు పాతన్న వన్నూరు స్వామి రవిబాబు ఎల్లప్ప నాగన్న అజునాథ నాగేంద్ర, శీన్ను, జయన్న, యశోదర తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభా అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం జయప్రదం చేయండి

- ఫర్ ద పీపుల్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ డీఎన్ మూర్తి

మాట్లాడుతున్న ఫర్ ద పీపుల్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ డీఎన్ మూర్తి

కళ్యాణదుర్గం, జూన్ 3 ప్రభాతవార్త : ఈ నెల 4న ప్రతిభా అవార్డుల ప్రధానోత్సవం కార్యక్రమంను జయప్రదం చేయాలని ఫర్‌ది పీపుల్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ డీఎన్ మూర్తి కాంచన గంగ దంపతులు కోరారు. శనివారం స్థానిక కన్యకాపరమేశ్వరి అమ్మవారి కళ్యాణ మండపంలో విలేకరులతో మాట్లాడారు. సామాజిక స్పృహ, అంకిత భావం కోసం ఈ మహా యజ్ఞం చేపట్టామన్నారు. ఆకలికి మతం లేదు.. పేదవాడికి మతం లేదని నమ్మేవారిలో నేను మొదటి వాన్ని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంతి ఉద్యోగుల సంఘం నాయకులు తిప్పేస్వామి, నాగరాజు, వనం ఆంజినేయులు, నరసింహులు, ఐదుకల్లు భాస్కర్, కొత్తూరు ఈరన్న, ఐదుకల్లు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలో ఖాళీ సీట్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

లేపాక్షి, జూన్ 3 ప్రభాతవార్త : శ్రీసత్యసాయి జిల్లాలోని మహాత్మాజ్యోతిబాపూలే ఏపి గురుకుల పాఠశాలలోని ఇంగ్లీష్ మీడియంలో 2023-24 విద్యాసంవత్సరానికి జిల్లా వ్యాప్తంగా ఖాళీగా వున్న సీట్ల భర్తీ కోసం అర్హులైన విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని శ్రీసత్యసాయి జిల్లా కన్వీనర్ ప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బాలుర పాఠశాలల్లో లేపాక్షిలో 6,7,8,9 తరగతుల్లో ఖాళీగా వున్న సీట్ల భర్తీ కోసం ఈ నెల 5 నుండి 12వతేదీలోపు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ప్రవేశపరీక్ష ఈ నెల 20వతేదీన దరఖాస్తు చేసుకున్న పాఠశాలల్లో జరుగుతుందన్నారు. ప్రతిభ ఆధారంగనే అర్హత సాధించిన తరగతుల్లో విద్యార్థులను చేర్చుకోవడం జరుగుతుందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు వార్షిక ఆదాయం లక్షకు మించి వుండరాదని ఆయన తెలియచేశారు.

నేరాలు జరగకుండా చర్యలు తీసుకోవాలి

సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

చిలమత్తూరు, జూన్ 3 ప్రభాతవార్త : గ్రామాల్లో నేరాలు జరగకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలన్న దానిపై ఎస్ఐ శ్రీనివాసులు సిబ్బంది, (జిఎంఎస్‌కె) మహిళా పోలీసులతో స్థానిక పోలీసుస్టేషన్‌లో శనివారం సమావేశాన్ని నిర్వహించారు. అనంతపురం రేంజ్ డిఐజి ఆర్ఎస్ అమ్మిరెడ్డి ఆదేశాల మేరకు శ్రీసత్యసాయి జిల్లా ఎస్‌పి ఎస్‌వి మాధవరెడ్డి ఉత్తర్వుల మేరకు కాఫీ విత్ మెన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ఎస్ఐ శ్రీనివాసులు సిబ్బందితో గత వారం రోజుల్లో మండల పరిధిలో ప్రజలకు అందించిన సేవల గురించి, అలాగే భవిష్యత్తులో పోలీసుపరంగా నేరాలు జరగకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలన్న దానిపై తెలియచేశారు. కాఫీ విత్ మెన్ కార్య క్రమంలో ప్రజల సమస్యలు తెలుసుకుని వారికి భద్రత కలిగించి వారి సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టడం జరిగింది. అందరూ హోదాలు మరిచి సమిష్టిగా శ్రమించే తత్వం, ప్రజలకు మెరుగైన సేవలందించాలని సిబ్బందితో స్నేహపూర్వక వాతావరణంలో తెలిపి, ఎలాంటి అసాంఘిక, సమస్యాత్మక కార్యక్రమాలకు అవకాశం లేకుండా ముందస్తు సమాచారం సేకరించి కట్టడి చేసేవిధంగా నిర్ణయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

చిరుధాన్యాలపై అవగాహన సదస్సు

మాట్లాడుతున్న ఎడిఎ

లేపాక్షి, జూన్ 3 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయంలో శనివారం రైతులు, ఆర్‌బికె సిబ్బందికి చిరుధాన్యాల విస్తీర్ణం పెంచుటకు హిందూపురం సహాయ వ్యవసాయ సంచాలకులు అల్తాఫ్ అలీఖాన్ ఆధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిరుధాన్యాలు అయినటువంటి రాగి, కొర్ర, సజ్జ, జొన్న, అండుకొర్రలు వాటి ఉపయోగాల గురించి రైతులకు మరియు ఆర్‌బికె సిబ్బందికి అవగాహన కల్పించారు. చిరుధాన్యాలు తినడం వల్ల ఆరోగ్యం బాగుంటుందని మరియు పోషకాలు పుష్కలంగా లభిస్తాయని కావునా ఈ సంవత్సరం లేపాక్షి మండలంలో చిరుధాన్యాల సాగు విస్తీర్ణం పెంచాలని రైతులకు ఆర్‌బికె సిబ్బందికి సూచించారు. ఈ సమావేశంలో భాగంగా ఆర్‌బికె సిబ్బందికి ఆర్‌బికె పరిధిలో చిరుధాన్యాల సాగును పెంచాలని అలాగే చిరుధాన్యాలపై అవగాహన సమావేశాలు ప్రతి ఒక్క ఆర్‌బికెలో నిర్వహించి రైతులకు అవగాహన కల్పించాలని ఆర్‌బికె సిబ్బందికి సూచించారు. అలాగే రైతులు పండించిన చిరుధాన్యాలను కనీస మద్దతు ధరకు ఆర్‌బికెల ద్వారా తీసుకుంటామని తెలియచేశారు. రాగి పంట కనీస మద్దతు ధర క్వింటాల్ 3578 రూపాయలతో ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఒ శ్రీలత, ఆర్‌బికె సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న కాలనీలో భూమి పూజ

భూమి పూజ చేస్తున్న సర్పంచు సుగుణ వెంకటేష్

కళ్యాణదుర్గం, జూన్ 3 ప్రభాతవార్త : మండల పరిధిలోని నారాయణపురం గ్రామంలో జగన్నన ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నారాయణపురం సర్పంచు సుగుణ వెంకటేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా తలారి వెంకటేష్ మాట్లాడుతూ.. జగనన్న ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికీ అందిస్తున్నామని అందులో భాగంగా ఇళ్ల పట్టాలను పొందిన లబ్దిదారులకు ఇంటి నిర్మానానికై భూమి పూజ కార్యక్రమం నిర్వహించామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బాలాజీ, హౌసింగ్ ఎఈ, సైట్ స్పెషల్ ఆఫీసర్, వర్క్ ఇన్స్‌పెక్టర్, అసిస్టెంట్ ఇంజినీర్, గ్రామస్తులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వాలంటీర్ల తొలగింపుపై విచారణ

విచారణ చేస్తున్న దృశ్యం

చిలమత్తూరు, జూన్ 3 ప్రభాతవార్త : మండలంలోని పలగలపల్లి సచివాలయం పరిధిలోని నలుగురు వాలంటీర్లు సక్రమంగా పనిచేయడం లేదన్న నెపంతో గత నెల పలగలపల్లి కార్యదర్శి నివేదిక మేరకు ఎంపిడిఒ రామ్‌కుమార్ వారిని తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అయితే దీనిని సవాల్ చేస్తూ వాలంటీర్లు జగనన్నకు చెబుతాంలో ఫిర్యాదు చేశారు. దీంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పెనుకొండ సబ్‌కలెక్టర్ కార్తీక్ శనివారం పలగలపల్లి సచివాలయం సిబ్బంది, కార్యదర్శి రామ్లానాయక్, సర్పంచు శంకర్‌రెడ్డిలతో పాటు గ్రామస్తులను విచారించారు. ఇకపై క్రమశిక్షణ లోపించకుండా నిబంధనల మేరకు పని చేయాలని వాలంటీర్లకు సబ్‌కలెక్టర్ సూచించారు. అయితే వాలంటీర్లను కొనసాగిస్తారా లేదా అన్నది పూర్తి స్థాయిలో రిపోర్టును పరిశీలించిన తరువాత ప్రకటిస్తామని సబ్‌కలెక్టర్ కార్తీక్ అన్నారు. ఈ కార్య క్రమంలో తహశీల్దార్ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

ఒడిస్సా రైలు ప్రమాద ఘటనలో మృతులకు మాజీ మంత్రి పరిటాల సునీత నివాళి

నివాళులు అర్పిస్తున్న మాజీ మంత్రి పరిటాల సునీత తదితరులు

రామగిరి, జూన్ 3 ప్రభాతవార్త : ఒడిస్సా రైలు ప్రమాద ఘటనపై మాజీ మంత్రి పరిటాల సునీత తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రైలు ప్రమాదంలో సుమారు 280 మందికిపైగా చనిపోవడంపై ఆమె తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షిస్తూ రామగిరి మండలం వెంకటాపురంలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. స్థానిక టీడీపీ నాయకులతో కలసి మృతులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ.. తమ గమ్యస్థానాలకు వెళ్తూ అనుకోకుండాజరిగిన ఈ సంఘటన వలన ప్రాణాలు కోల్పోవడం తీవ్రంగా కలచివేసిందన్నారు. ఒకే సారి ఇంత మంది మృతి చెందడం చాలా బాధ క లిగించిందన్నారు. మృతుల కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ ఘటన నుంచి వారి కుటుంబాలు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మృతుల కుటుంబాలను ఆదుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. రైలు ప్రమాద ఘటనకు కారణమైన వారిపై కఠినచర్యలు తీసుకోవాలన్నారు. మరోసారి ఇలాంటి ప్రమాద సంఘటనలు జరగకుండా రైల్వే శాఖ తగిన జాగ్రత్తలు తీసుకోవడంతోపాటు రైల్వే ప్రయాణికుల జనరల్ బోగీలను పెంచి మెరుగైన ప్రయాణ సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.

ఆలయ నిర్మాణంకు విరాళం...బండి క్రిష్టప్ప

విరాళం ఇస్తున్న వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు

డి.హిరేహాళ్ జూన్ 3 ప్రభాతవార్త : సేవా కార్యక్రమాలకు మరుపేరుగా విరాళ విధాతగా రాయదుర్గం నియోజకవర్గంలో ప్రజల మన్ననలు అందు కుంటున్న రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి వార్ల ఆలయ నిర్మాణంకు విరాళం అందించి తన ఔన్నత్యాన్ని చాటుకున్నారు. శనివారం రాయదుర్గం పట్టణంలోని ఆయన స్వగృహంలో ఆ సేవా సమితి కార్యదర్శి ఎన్.టి.సిద్దప్ప, ఉపాధ్యక్షుడు మలకన్న, ఉపకోశాధికారి పైతోట రఘు, ఇతర సభ్యులతో కలసి ఆయన విరాళం అందిచారు. అనంతపురం సమీపంలోని జంతలూరు లోని ఆంధ్రప్రదేశ్ స్పెషల్ పోలీసు క్యాంపు నందు ఆ శాఖ పోలీసులు నిర్మిస్తున్న ఆలయ నిర్మాణం గురించి విరాళం సేకరించేందుకు వచ్చిన స్పెషల్ పోలీసు మంజునాథ తదిదరులు ఆయన స్వగృహంలో కలసి ఆలయ నిర్మాణం గురించి వివరించారు. అందుకు సమ్మఇంచిన వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు ఆ సేవా సమితి తరుపున కార్యవర్గం, ఇతర సభ్యులతో సమాలోచనచేసి అందరి సమ్మతి మేరకు రూ.10,000లు పి.సి.మంజునాథ కు అందించారు. విరాళం అందుకున్న ఆలయ నిర్మాణ సమితి సభ్యులు మాట్లాడుతూ రాజకీయాలకు, కుల, మతాలకు అతీతంగా సేవా కార్యక్రమాలతో అన్ని సామాజిక వర్గాలకు బండి క్రిష్టప్ప అండగా నిలుస్తున్నారని నియోజకవర్గంలోనే కాకుండా జిల్లా లోని పలు ప్రాంతాల ప్రజల నుండి కూడా అభినందనలు అందుకుంటున్నారని వారు ఈ సందర్భంగా కొనియాడారు. వాల్మీకి సామాజిక వర్గానికే కాదు అన్ని సామాజిక వర్గాల పేదలకు బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అండగా నిలుస్తూ అన్ని సామాజిక వర్గాల్లో మనవాడు బండి అన్న అంటూ ముద్ర వేసుకుంటు అందరి దీవెనెలు అందుకుంటూ దాతగా ఖ్యాతి గడిస్తున్నారని వారు తెలిపారు.తన వద్దకు సహాయంకోసం ఎవరు వచ్చిన కాదన కుండా తోచినంత సహాయంచేసి పంపే స్నేహశీలి అందరకు అందుబాటులో ఉంటు చేయూతనందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారన్న ఆదర పొందుతున్నారన్నారు. ఆయా సామాజిక వర్గాల వారు ఆలయాల్లో నిర్వహించే దేవతల కల్యాణం లాంటి సేవా కార్యక్రమాలకు, నూతన దేవాలయాల నిర్మాణంకు, ఆలయాల అభివృద్ధికి, శిథిలావస్థలోని దేవాలయాల పునరుద్ధరణకు, ఆశించి వచ్చిన వారికి తోచినంత విరాళం అందించి చిరునవ్వుతో పంపుతూరన్న ఆశీర్వాదం అందుకుంటున్నారని వారు తెలిపి తమకు విరాళం అందించినందుకు దన్యవదములని వారు చెప్పారు, ఈ కార్యక్రమంలో ఆ సేవా సమితి మీడియా సలహాదారులు బోయపాటి ప్రకాష్, సభ్యులు సిద్దలింగప్ప, తిప్పేస్వామి, హనుమంతు, హనుమంతరాయుడు, రాము పాల్గొన్నారు.

ఇక్బాల్‌కు టికెట్ ఇవ్వాలని ఆటో సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ

పట్టణంలో ఆటో ర్యాలీ దృశ్యం

హిందూపురం, జూన్ 3 ప్రభాతవార్త : ఎంఎల్‌సి మహమ్మద్‌ఇక్బాల్‌కు రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో హిందూపురం వైసిపి టికెట్ ఇవ్వాలని కోరుతూ ఆటో యూనియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ర్యాలీ నిర్వహించారు. ఆర్‌అండ్‌బి అతిథి గృహం నుండి ప్రధాన రహదారిలో భారీ సంఖ్యలో ఆటోలు ర్యాలీగా ముందుకు సాగాయి. మెయిన్‌బజార్, చిన్నమార్కెట్, బెంగుళూరు రోడ్డు నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా ఆటో యూనియన్ నాయకులు మీడియాతో మాట్లాడుతూ హిందూపురం ప్రాంత అభివృద్ధికి సేవా కార్యక్రమాలను ఇక్బాల్ నిర్వహించి ప్రజల్లో మంచి పేరు తెచ్చుకున్నారన్నారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో ఇక్బాల్‌కు టికెట్ ఇస్తే ఖచ్చితంగా గెలిపించుకుని తీరుతామని వారు స్పష్టం చేశారు. చిన్న, పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్క సామాజిక వర్గాలతో కలిసిపోయే మనస్తత్వం వున్న ఇక్బాల్‌కు టికెట్‌కు రాకుండా కొందరు ప్రయత్నించడం బాధాకరమన్నారు. ముస్లిం మైనార్టీలందరూ ఐక్యమై ఇక్బాల్‌ను గెలిపించుకుంటామని ముఖ్యమంత్రి జగన్ దీనిని గుర్తించాలని వారు విజ్ఞప్తి చేశారు.

చలివెందులలో రక్తదానం

రక్తదానం చేస్తున్న దృశ్యం

హిందూపురం, జూన్ 3 ప్రభాతవార్త : మండలంలోని చలివెందుల గ్రామంలో శనివారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. సర్పంచు సౌభాగ్యమ్మ మృతి చెంది ఏడాది పూర్తయిన సందర్భంగా జ్ఞాపకార్థం ఈ సేవా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సీనియర్ నేత లక్ష్మీనారాయణరెడ్డి సతీమణి, ఏపి పోలీసు హౌసింగ్ కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ ఉపేంద్రరెడ్డి మాతృమూర్తి అయిన సౌభాగ్యమ్మ గ్రామానికి చేసిన సేవలను ఈ సందర్భంగా పలువురు గుర్తుచేసుకున్నారు. యువకులు స్వచ్ఛంధంగా ముందుకు వచ్చి 40 మంది రక్తదానం చేయడం విశేషం. హిందూపుర ం ప్రభుత్వాసుపత్రి బ్లడ్‌బ్యాంకు నిర్వాహకులు రక్తాన్ని సేకరించారు.

మృతుల ఆత్మశాంతికి కొవ్వొత్తులతో నివాళి

చర్చి వద్ద క్యాండిల్ ప్రదర్శన దృశ్యం

హిందూపురం టౌన్, జూన్ 3 ప్రభాతవార్త : ఒరిస్సాలో జరిగిన ఘోర రైలు ప్రమాదంలో 300 మంది మృతి చెందడం, భారీ సంఖ్యలో ప్రయాణీకులు క్షతగాత్రులు కావడం యావత్ దేశం దిగ్భ్రాంతికి గురైన క్రమంలో హిందూపురం పట్టణంలో మృతుల ఆత్మశాంతి కోసం కొవ్వొత్తులతో ప్రదర్శన నిర్వహించారు. శనివారం సాయంత్రం పట్టణంలోని సిఅండ్‌ఐజి మిషన్ చర్చి వద్ద ఉదయ్‌కుమార్, తదితరుల నేతృత్వంలో క్యాండిల్స్ చేతబట్టి మృతులకు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో మనోజ్, అబ్రహం , శ్రీరాములు, శివ, ఆంజనేయులు,చర్చిఫాస్టర్లు, క్రైస్తవమతపెద్దలు నివాళులు అర్పించారు.

ఉపాధి పనులు సద్వినియోగం చేసుకోండి

అవగాహన కల్పిస్తున్న దృశ్యం

లేపాక్షి, జూన్ 3 ప్రభాతవార్త : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేద ప్రజల కోసం ఇతర ప్రాంతాలకు వలసలు ఆపడమే ముఖ్య లక్ష్యంగా వివిధ రకాల ఉపాధి పనులను ప్రవేశపెడుతున్నాయని ప్రతి ఒక్క ఉపాధి కూలీ కూడా ఈ పనిని సద్వినియోగం చేసుకోవాలని ఎన్ఆర్‌జిఎస్ ఇంజనీర్ మధుసూదన్‌రెడ్డి తెలిపారు. మండలంలోని మామిడిమాకులపల్లిలో శనివారం ఉపాధి కూలీలతో సమావేశమై పనుల వివరాలు తెలియచేస్తూ ప్రతి ఒక్కరూ ఉపాధి హామి పథకం పనులకు రావాలని ఆయన సూచించారు. ప్రస్తుతం కూలి వేతనం 272 రూపాయలు ప్రభుత్వాలు అందచేస్తున్నాయని, గ్రామంలో ఎవరూ కూడా వలసలు వెళ్లకుండా సొంత గ్రామంలోనే పనులు చేసుకోవాలని ఆయన తెలిపారు.

గడప గడపకు విజయోత్సవ సభకు భారిగా తరలి వెళ్లనున్న వైసీపీ శ్రేణులు

కంబదూరు,జూన్ 3,ప్రభాతవార్త: సీఎం జగన్ సారథ్యంలో వైకాపా ప్రభుత్వం పాలించిన 4 సంవత్సరాల సుపరిపాలన,గడప గడపకు మన ప్రభుత్వం అనే కార్యక్రమం దిగ్విజయంగా జరుపుకున్న శుభ సందర్భంలో నేడు కళ్యాణదుర్గం నియోజకవర్గ కేంద్రం నందు మధ్యహ్నం 3 గంటలకు రాష్ట్ర మంత్రి వర్యులు ఉషాశ్రీ చరణ్ ఆధ్వర్యంలో స్వగృహం ఎదుట విజయోత్సవ సభను నిర్వహించనున్నారు.ఈ సభకు కంబదూరు మండల వ్యాప్తంగా వైసీపీ శ్రేణులు భారిగా తరలి వేళ్లనున్నారు.ఇప్పటికే ఈ సభను విజయవంతం చేయాలని మండల నాయకులు పిలుపునిచ్చారు.ఎన్నికలు దగ్గర పడుతున్న తరుణంలో గడప గడపకు మన ప్రభుత్వం పూర్తి చేసుకొని మంత్రి ఉషాశ్రీ చరణ్ మరోక సారి తన సత్తా చూపెందుకు భారీ ఎత్తున సభను నిర్వహిస్తున్నారు.

మండలంలో పర్యటించిన జాయింట్ కలెక్టర్

రైతులతో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్

గుడిబండ, జూన్ 3 ప్రభాతవార్త : మండల పరిధిలోని మోరుబాగులు గ్రామంలో రైతులతో రాగిసాగు విస్తీర్ణంపై జాయింట్ కలెక్టర్ చేతన్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలో రాగి సాగు విస్తీర్ణం గతేడాది కంటే ఎక్కువగా సాగు చేయాలని తెలిపారు. అలాగే పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తూ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని తె లిపారు. అదే విధంగా రైతులు తమ సమస్యలనుజాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆయన సానుకూలంగా స్పందించి రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వైవి సుబ్బారావు, మండల వ్యవసాయ అధికారి తిమ్మప్ప, సర్పంచు తిప్పేస్వామి తదితర రైతులు పాల్గొన్నారు.

నీటి అమ్మకంపై చర్యలు తీసుకోండి

మండల పరిషత్ అధికారులకు వినతిపత్రం అందజేస్తున్న టిడిపి నేతలు

బొమ్మనహాళ్, జూన్ 3 ప్రభాతవార్త : మండలంలోని ఉద్దేహాల్ గ్రామంలో ప్రజలకు అవసరమయ్యే నీటిని శుద్ధ జల కేంద్రానికి వాడుకుని ఇతర గ్రామాలకు అమ్ముకుంటున్న

03ATP03_03ATP03.qxd 03-06-2023 PM 10:25 Page 1

జాబ్ చార్ట్‌ను అనుసరించి విధులను నిర్వర్తించండి

- కమిషనర్ జి.రమణారెడ్డి

మాట్లాడుతున్న కమిషనర్ జి.రమణారెడ్డి

అనంతపురం, జూన్ 3 ప్రభాతవార్త

గతరెండు రోజులు నుంచి శానిటేషన్ మస్టర్ పాయింట్లకు హాజరు కానందుకు అన్ని సచివాలయాల శానిటేషన్ కార్యదర్శిలకు కమిషనర్ రమణారెడ్డి మెమోలు జారీ చేశారు. ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు అయితే శాఖ పరమైన చర్యలకు బాధ్యులగుతారని కమిషనర్ హెచ్చరించారు. శనివారం నగర పాలక సమావేశ మందిరంలో పారిశుద్ధ్య కార్యదర్శిలు, శానిటరీ ఇన్స్పెక్టర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ప్రతి కార్యదర్శి ప్రభుత్వం నిర్దేశించిన ప్రధాన విధుల జాబితాను కచ్చితంగా పాటించాలని సూచించారు. ముఖ్యంగా పారిశుద్ధ్య కార్యదర్శిలు తమ తమ వార్డులలో పారిశుద్ధ్య నిర్వహణ ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని, ప్రతి దుకాణం వద్ద డస్ట్‌బిన్‌లు ఉండేలా చూడాలని, డ్రైనేజీ కాలువల్లో క్రమం తప్పకుండా పూడికతీత పనులు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సావిత్రి, ప్రజారోగ్యాధికారి గంగాధర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

మైనార్టీలకు చేస్తున్న మేలును విస్తృత ప్రచారం కల్పించండి

- సైపుల్లా బేగ్‌కు సూచించిన సజ్జల

అనంతపురం సిటీ, జూన్ 3 ప్రభాతవార్త

సజ్జల రామకృష్ణరెడ్డితో మైనార్టీ నేత సైపుల్లా బేగ్

వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాతమైనార్టీలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు, రాజకీయ గుర్తింపును విస్తృతంగా మైనార్టీల్లోకి తీసుకెళ్లాలని మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైఫుల్లా బేగ్‌కు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి సూచించారు. విజయవాడలో శనివారం మైనార్టీల ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సజ్జల రామకృష్ణారెడ్డిని మైనార్టీ నేత సైపుల్లా బేగ్ కలిసి పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మైనార్టీలకు గతంలో ఎన్నడూ లేని రీతిలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారత్యంలోరాజకీయ ప్రాధాన్యతను కల్పిస్తుండటమే కాకుండా సంక్షేమ పథకాల్లో మైనార్టీలకు పెద్ద పీట వేస్తున్నామని, ఈ అంశాలపై మైనార్టీలలో విస్తృత ప్రచారం కల్పించాలని సైఫుల్లా బేగ్‌కు సజ్జల సూచించారు. ఈ సందర్భంగా మైనార్టీల అభివృద్ధికి తీసుకోవాల్సిన వాటిపై కార్యక్రమాలను సజ్జల దృష్టికి తీసుకెళ్లినట్లు సైఫుల్లా బేగ్ పేర్కొన్నారు.

ఒడిశా రైలు ఘటనలో మరణించిన వారికి నివాళులు

నివాళులు అర్పిస్తున్న దృశ్యం

అనంతపురం అర్బన్, జూన్ 3 ప్రభాతవార్త

ఒడిశా రైలు ఘటనలో మరణించిన వారి ఆత్మకు శాంతి కలగాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జెఎల్ మురళీధర్ నేతృత్వంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైల్వే స్టేషన్‌నుంచి ఎన్టీఆర్ సర్కిల్ మ ఈదుగా టవర్‌క్లాక్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. దేశ రైల్వే చరిత్రలోనే అతిపెద్ద దుర్ఘటనగా భావిస్తూ వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరుతున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇలాంటి సంఘటనలు జరగడం దురదృష్టకరమని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మృతులకు వెంటనే ఎక్స్‌గ్రేషియో చెల్లించాలని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా రైల్వే శాఖ తగు జాగ్రత్తలు తీసుకుని రైల్వేలో ప్రయాణిస్తున్న ప్రయాణికుల ప్రాణ రక్షణ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తేదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గౌరవిద్దాం.. కుర్చీల ఏర్పాటు

కుర్చీల ఏర్పాటును ప్రారంభిస్తున్న డా.బి.రామ్మోహన్

అనంతపురం, జూన్ 3 ప్రభాతవార్త బ్యూరో

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోదివ్యశ్రీ ఆసుపత్రి అధినేత డా.బి.రామ్మోహన్ సహకారంతో జన్మదిన సందర్భంగా ఎమర్జెన్సీ వార్డు దగ్గర రోగుల సౌకర్యార్థం గౌరవిద్దాం అనే నినాదంతో ఆలంబన ఆధ్వర్యంలోకుర్చీలను ఏర్పాటు చేసి ప్రారంభించారు. అనంతరం అన్నదానం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డా.రామ్మోన్ దంపతులు, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.రఘునందన్, ఆలంబన జనార్ధన్, స్వచ్ఛందసంస్థల సభ్యులు బాలకృష్ణ, సర్దార్‌వలి, ఆనంద్, మొహ్మద్, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎంఈఓ-I పోస్టులను ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల ఉపాధ్యాయులచే నింపాలి

అనంతపురం న్యూటౌన్, జూన్ 03 ప్రభాతవార్త

ఎమ్మెల్సీ ఎంవి.రామచంద్రారెడ్డికి వినతిపత్రాన్ని అందిస్తున్న దృశ్యం

ఎంఈఓ-1 పోస్టులను ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల ఉపాధ్యాయులచే నింపమని ప్రభుత్వ టీచర్స్ అసోషియేషన్ (జిటిఎ) నేతలు శనివారం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్సీ ఎంవి.రామచంద్రారెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల్లో నియామకాలు, ప్రమోషన్ల వలన అలాంటి పోస్టులు నింపబడవు గనుక మేము మా ప్రభుత్వ యాజమాన్య ఉపాధ్యాయ సంఘం (జిటిఎ) తరుపున మధ్య మార్గంగా ఒక పరిష్కారాన్ని మీ మ ఉందుకు ఉంచుతున్నాము. బదిలీలలో పోస్టులను బాక్స్ చేయకుండా ఆయా పాఠశాలల్లోని విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా బ్లాక్ చేయాలని, అనుకున్న పోస్టులను అవరోహణ క్రమంలో మిగిలిన పాఠశాలలకు కేటాయించినట్లైతే విద్యార్థులకు పాఠశాలలకు, ఉపాధ్యాయులకు అన్ని వర్గాలకు ప్రయోజనకరంగా ఉంటుంది. ఈ విషయాన్ని అత్యంత ముఖ్యమైన విషయంగా పరిగణించి ఈ సమస్యకు పరిష్కారం చూపగలరని ఆశిస్తున్నట్లు వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు శ్రీదేవి, మల్లారెడ్డి, ప్రవీణ్, కిషోర్, వెంకటేష్, రమేష్, రామాంజినేయులు, అనీల్, నాగేంద్ర, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సైకిల్ ర్యాలీ దినోత్సవం

సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, జూన్ 03 ప్రభాతవార్త

స్థానిక అనంతపురంలోని ఎస్ఎస్‌బిఎన్ డిగ్రీ కళాశాలలోని ఎన్ఎస్ఎస్ యూనిట్-1 ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ నగరూరు రసూల్ ఆధ్వర్యంలో జూన్ 3 ప్రపంచ సైకిల్ ర్యాలీ దినోత్సవం పురస్కరించుకుని సైకిల్ ర్యాలీని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని జిల్లా ట్రైనింగ్ కలెక్టర్ కుశాల్ జైన్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సైకిల్ తొక్కడం అనేది ఆరోగ్యానికి చాలా మంచిది అన్నారు. శారీరక పటుత్వం లభిస్తుందన్నారు. అలాగే పర్యావరణానికి మనమంతా ఎంతో మేలు చేసినవారం అవుతామని ఈ సందర్భంగా తెలిపారు. జిల్లా వైద్యాధికారి డాక్టర్ వీరబ్బాయి మాట్లాడుతూ.. సైకిల్ తొక్కడం మన దినచర్యలో ఒక భాగంగా అలవర్చుకోవాలన్నారు. అనేక రకాలైనటువంటి జబ్బుల నుంచి మన శరీరాన్ని కాపాడుకోవచ్చున్నారు. అనంతరం ట్రైన్ కలెక్టర్ కుశాల్ జైన్ సైకిల్ ర్యాలీలో పాల్గొని కళాశాల కరస్పాండెంట్ పిఎల్ఎన్‌రెడి ,డ అధ్యాపకులు డాక్టర్ ఎన్.ఓబుల్‌రెడ్డి, డాక్టర్ మధుసూధన్, అడిషనల్ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ యుగంధర్, పిఓ ఎన్‌సిడి డాక్టర్ నారాయణస్వామి, డిఈఎంఓ భారతి, డిప్యూటీ ఈఎంఓ త్యాగరాజు, ఎన్‌సిడి స్టాఫ్ ఆంజినేయులు, శ్రీరామ్, కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి ఒక్కరూ సైకిల్ తొక్కాలి

ర్వాలీని ప్రారంభిస్తున్న రెక్టార్ మల్లికార్జునరెడ్డి,సైకిల్ తొక్కుతున్న దృశ్యం

ఎస్కేయూ,జూన్ 3,ప్రభాతవార్త

ప్రపంచ సైకిల్ డే జూన్-3 సందర్భంగా శ్రీకృష్ణదేవరాయ విశ్వ విద్యాలయంలో ఎస్కేయూ ఎన్ ఎస్ ఎస్ యూనిట్-4 మరియు నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో యూనివర్సిటిలో సైకిల్ ర్వాలీనీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రెక్టార్ ఆచార్య ఏ.మల్లికార్జునరెడ్డి, నెహ్రూ యువ కేంద్రం డిప్యూటి డైరెక్టర్ శ్రీనివాసులు, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సోమశేఖర్,ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫిషర్ డాక్టర్ చాగంటి రామిరెడ్డి,ఐక్యరాజ్యసమితి అవార్డు గ్రహిత,జిల్లా యువ అధికారి బిసాటి భరత్,రాష్ట్రపతి ఆవార్డు గ్రహిత బిసాటి జీవన్ కుమార్ పాల్గొన్నారు. రెక్టార్ మల్లికార్జునరెడ్డి జెండా ఊపి ర్వాలీని ప్రారంభించారు, అనంతరం మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ జీవితంలో సైకిల్ తోక్కటం అలవాటు చేసుకోవాలని,అలాగే సైకిల్ తొక్కటం వల్ల మానసికంగా,శారీరకంగా ఆరోగ్యంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రం ఆఫిషర్లు ధనుంజయ, సత్యసౌమ్య, రమణ, ప్రగతి పథం యూత్ అసోషియేషన్ అధ్యక్షులు జయమారుతి, యువజన జాగృతి సోసాటీ అధ్యక్షుడు వెంకటేష్ మరియు ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

ఏషియా సాఫ్ట్‌బాల్ ఛాంపియన్షిప్ పోటీలలో పాల్గొంటున్న ఉమెన్ జట్టు

ఎంపికయిన సాఫ్ట్‌బాల్ మహిళా జట్టు

ఎస్కేయూ,జూన్ 3,ప్రభాతవార్త

తైవాన్ దేశంలో ఈ నెల 13 నుండి 17 వరకు జరిగే అండర్-15 ఏసియా ఎమేన్ సాఫ్ట్‌బాల్ ఛాంపియన్షిప్ పోటిలలో పాల్గొనే భారతదేశ సాఫ్ట్‌బాల్ మహిళల జట్టు కోచింగ్ క్యాంప్ ముగింపు కార్యక్రమం ఈ రోజు అనంత క్రీడా మైదానం,ఆర్డిటీ,అనంతపురం నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఓబులేష్ ఆర్డిటి గ్రాస్ రూట్ కో అర్డినెటర్, వెంకటేశులు సీఈఓ సాఫ్ట్‌బాల్ అసోషియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, నాగేంద్ర సెక్రటరీ,ప్రభాకర్ పీడీ,కేశవ్ మూర్తి పీడీ,గోపాలరెడ్డి పీడీ,సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గంగులయ్య,చంద్రశేఖర్,కోచ్‌లు విజయ్ కర్ణాటక,శివాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.గ్రాప్ రూట్ కోఆర్గినేటర్ ఓబులేషు మాట్లాడుతూ అండర్-15 ఏసియా సాఫ్ట్‌బాల్ మహిళ ఛాంపియన్షిప్ పోటిలలో పాల్గొనే భారత మహిళల జట్టుకు శుభాకాంక్షలు తెలియజేశారు. జూన్ 11న తైవాన్ దేశానాకా భారత సాఫ్ట్‌బాల్ మహిళా జట్టు బయలుదేరి వెళుతందని తెలియజేశారు.అంతర్జాతీయ స్థాయిలో ఆంధ్రప్రదేశ్ సాఫ్ట్‌బాల్ క్రీడాకారులు విశేషమైన ప్రతిభను కనబరుస్తున్నారని, ఇది ఆర్టిటి అంధించిన ప్రోత్సహమే అని ఆర్టిటి ప్రోగ్రామ్ డైరెక్టర్ మాంచో ఫెక్రర్ గారికి ప్రత్యేక కృతజ్ఞాతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో లతా దేవి పిడి,సాయి,సింహాద్రి,లక్ష్మి,వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యలు తక్షణమే పరిష్కరించండి

- ఎస్సీ, ఎస్టీ జేఏసీ చైర్మన్ సాకే హరి

మాట్లాడుతున్న ఎస్సీ, ఎస్టీ జేఏసీ చైర్మన్ సాకే హరి

గార్లదిన్నె, జూన్ 3 ప్రభాతవార్త

గార్లదిన్నె మండల పరిధిలోని పలు గ్రామాలలో ఎస్సీ, ఎస్టీలకు అన్ని రకాల భూ సమస్యలు పరిష్కరించడంలో అధికారుల నిర్లక్ష్యం వీడాలని ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి పేర్కొన్నారు. శనివారం గార్లదిన్నె మండల తహశీల్దారు కార్యాలయంలో ఎస్సీ, ఎస్టీ భూ సమస్యలపై అశ్రద్ద చూపడాన్ని వ్యతిరేకిస్తూ కార్యలయ ఆవరణంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ.. మండల వ్యాప్తంగా దళిత, గిరిజనుల సమస్యలు పుట్ట గొడుగుల్లా ఉన్నాయని ఆవటిని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ వనమాల నాగరాజు, ఎస్సీ, ఎస్టీ జేఏసి మండల అధ్యక్షులు ముకుందాపురం నరేష ; కల్లూరు ప్రభాకర్, ఆనంద్, పెనకచెర్ల ఆది, మల్లికార్జున, వలి, మహేష్, రామాంజినేయులు, రామకృష్ణ, ప్రతాప్ పాల్గొన్నారు.

ఎస్‌పి బాలు సంగీత విభావరి

అనంతపురం న్యూటౌన్, జూన్ 03 ప్రభాతవార్త

ఎస్‌పి బాలసుబ్రహ్మణ్యం 77వ జయంతి సందర్భంగా నగరంలో అనంతపురం క్లబ్‌లో ఎస్‌పి బాలు సంగీత విభావరి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు పద్మశ్రీ ఘంటశాల సంగీత కళాభారతి అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలు సుగుమంచి సురేష్‌బాబు జి.శ్రీరాములు తెలిపారు. కావున నగరంలోని ఎస్‌పి బాలు అభిమానులు, కళాకారులు, కళాభిమానులు, నగర పుర ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గాయనీ గాయకులు దాదాపు 45 పాటలను ఆలపించనున్నారని తెలిపారు. ఈ సందర్భంగా మా కార్యక్రమాలకు ఎంతో సహకరిస్తున్న క్లబ్ యాజమాన్యానికి పాలక వర్గానికి వారు ధన్యవాదాలు తెలిపారు.

రైలు ప్రమాదంలో మరణించిన వారికి నివాళి అర్పించిన సీపీఎం

నివాళులు అర్పిస్తున్న సీపీఎం నేతలు

అనంతపురం, జూన్ 3 ప్రభాతవార్త బ్యూరో

ఒడిశాలో శుక్రవారం రాత్రి జరిగిన రైలు ప్రమాదంలో మరణించిన ప్రయాణికులకు సీపీఎం పార్టీ ఒకటవ నగర కమిటీ ఆధ్వర్యంలో శనివారం అనంతపురం రైల్వే స్టేషన్ ఎదురుగా నివాళి అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ ఒకటి నగర కార్యదర్శి వి.రామిరెడ్డి మాట్లాడుతూ.. భారతదేశ చరిత్రలో కానీ ఎరుగని ప్రమాదం నిన్నటిరోజున జరిగిందని ఎప్పుడూ కూడా మూడు రైళ్లు ఒకదానితో ఒకటి ఢీ కొన్న సంఘటనలు చరిత్రలోనే లేవని తెలిపారు. ఈ ప్రమాదంలో ఇప్పటికే వందలాదిమంది ప్రయాణికులు మరణించారని వేల మంది క్షతగాత్రులు అయ్యారని కేంద్రంలో ఉన్న నరేంద్ర మోదీ ప్రభుత్వం రైల్వే పట్ల, రైల్వే ప్రయాణికుల పట్ల పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని, రైల్వేలో కొన్ని శాఖలు ప్రైవేట్ పరం చేయడంతోనే ఈ సంఘటన జరిగిందని తెలిపారు. వందే భారత రైలును ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రభుత్వం మిగిలిన రైల్వేను నిర్వర్యం చేసిందని తెలిపారు. ఈ ప్రమాదానికి నరేంద్ర మోడీనే పూర్తిగా నైతిక బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. రైలు ప్రమాదంపై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేయించాలని, రైలు ప్రమాదంలో మరణించిన వారికి ఎక్కువ మొత్తంలో నష్ట పరిహారం చెల్లించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నగర నాయకులు ముస్కీన్, వెంకట నారాయణ, వలీ, ప్రకరాష్, మసూదు, రాజు, ఎన్టీఆర్ శీనా, గపూర్, లక్ష్మినారాయణ, వరలక్ష్మి, ఎస్కే మహ్మద్, ఇస్మాయిల్ తదితర నాయకులు పాల్గొన్నారు.

నిశ్చితార్థ వేడుకకు హాజరైన బండారు శ్రావణిశ్రీ

శింగనమల టౌన్, జూన్ 3 ప్రభాతవార్త

శుభాకాంక్షలు తెలుపుతున్న బండారు శ్రావణిశ్రీ

శింగనమల నియోజకవర్గం, గార్లదిన్నె మండలం, కల్లూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు రామకృష్ణ కూతురు మౌనిక నిశ్చితార్థ వేడుకకు శనివారం టీడీపీ నియోజక వర్గ ఇన్‌చార్జ్ బండారు శ్రావణిశ్రీ హాజరై వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఆమె వెంట టీడీపీ నేతలు మాజీ మండల కన్వీనర్ చితంబర దొర, జిసి బాబు, నల్లపరెడ్డి, రమణప్ప, విశ్వనాథ్, గుత్తా హరి, శ్రీనివాసులు, ఖాసీం నాయుడు పాల్గొన్నారు.

దేవరపల్లి పంచాయతీ కార్యదర్శిగా మునీంద్ర

పామిడి జూన్ 3 ప్రభాతవార్త

ఎంపిడిఓ ప్రభాకర్ సమక్షంలో బాధ్యతలు చేపడుతున్న మునీంద్ర

మండల పరిధిలోని దేవరపల్లి గ్రామపంచాయితీ కార్యదర్శిగా మునీంద్ర శనివారం మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపిడిఓ ప్రభాకర్ సమక్షంలో బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న సుమలత గుత్తి మండలం కొజ్జేపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శిగా బదలీపై వెళ్లడంతో ఆమె స్థానంలో సెద్దపప్పూరు మండలంలో విధులు నిర్వహిస్తున్న మునీంద్రను ఉన్నతాధికారులు నియమించారు. మునీంద్ర గతంలో గజరాంపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహించిన విషయం తెలిసిందే. ప్రభుత్వ పథకాలను ప్రజలకు దరికి చేరుస్తూ దేవరపల్లి గ్రామపంచాయతీ అభివృద్ధికి పాటుపడతామని మునీంద్ర తెలియజేశారు.

జాతీయ స్థాయి క్రీడాకారులుగా ఎదగాలి

- వైస్ ఎంపిపి బోయ రామాంజినేయులు

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న వైస్ ఎంపిపి

రాప్తాడు, జూన్ 3 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో గత నెల రోజులుగా జరుగుతున్న ఖోఖో వేసవి శిక్షణ శిభిరం శనివారం ముగింపు సమావేశం జరిగిందని పిడి కేశవమూర్తి అన్నారు. ఈ ముగింపు కార్యక్రమానికి మండల వైస్ ఎంపిపి బోయ రామాంజినేయులు, కురుబ కార్పోరేషన్ డైరెక్టర్ దండు రామాంజినేయులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాఫ్ట్‌బాల్ సంఘం సీఈఓ సి.వెంకటేశ్వర్లు, పిడి బి.రమేష్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామాంజినేయులు మాట్లాడుతూ.. రాప్తాడులో ఖోఖో క్రీడ గత ఐదు దశాబ్దాలుగా ఉన్నత స్థానంలో నిలిచి ఉందని, దానిని ఇదే విధంగాకొనసాగించడం చాలా ఆనందదాయకమన్నారు. వేసవి కాలంలో విద్యార్థులకు ఒక చోటికి చేర్చి ఉదయం, సాయంత్రం శిక్షణ శిభిరం ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు.

కెజిబివి ఉద్యోగుల బదిలీలకు దరఖాస్తులు ఆహ్వానం

అనంతపురం న్యూటౌన్, జూన్ 3 ప్రభాతవార్త

ఉమ్మడి అనంతపురం జిల్లాలో వివిధ కస్తూర్బా గాంధీ విద్యాలయాలలో (కెజిబివి) పని చేస్తున్న టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది రిక్వెస్ట్ బదిలీలు నిర్వహిస్తున్నట్లు ఉమ్మడి అనంతపురం జిల్లా డిఈఓ, సమగ్ర శిక్ష ఏపిసి కె.సాయిరామ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 5వ తేది నుంచి 7వ తేది వరకు దరఖాస్తులు చేసుకోవాలని, 8న సీనియారిటీ జాబితా తయారు చేస్తామని, 9న తుది జాబితాపై అభ్యంతర స్వీకరిస్తామని, 10న తుది జాబితా తయారు చేస్తామని, 12న కౌన్సిలింగ్ నిర్వహణ, రిక్వెస్ట్ బదిలీ ఉత్తర్వులు ఇవ్వడం జరుగుతుదన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని 62 కెజిబివిలలోపని చేస్తున్న టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది రిక్వెస్ట్ బదిలీలు కావాల్సిన వారు నిర్ణీత ప్రోఫార్మలో అనంతపురం సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఆఫీస్‌లో గడువులోపు (ఉదయం 10:00 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటలకు) అందజేయాలన్నారు. మరిన్ని వివరాలకు న్‌చార్జ్ జిసిడిఓ ఎం.శాంతబాయి 9000204935 సంప్రదించాలన్నారు.

నలుగురు టీచర్లు సస్పెన్షన్

అనంతపురం న్యూటౌన్, జూన్ 3 ప్రభాతవార్త

గార్లదిన్నె మండలం పెనకచర్ల ఎంపిపిఎస్ మెయిన్ స్కూల్ ఎస్జిటి టీచర్ జి.లక్ష్మిదేవి, పామిడి మండలం ఓబులాపురం గ్రామం ఎంపిపిఎస్ పి.రోజామేరీ, గుత్తి 9వ వార్డు ఎంపిపి ఎస్‌హెచ్ఎం కంబగిరి రాముడు, గుత్తిలోని తాడిపత్రి రోడ్డులో ఉన్న ఎంపిపిఎస్ ఎస్‌జిటి టీచర్ నూరునిషాలను సస్పెన్షన్ చేస్తూ అనంతపురం జిల్లా విద్యాశాఖాధికారి ఎం.సాయిరామ్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. నాడు-నేడు రెండో విడత పనులకు డబ్బులు మంజూరు చేసినప్పటికీ పనులు చేయకుండా నిర్లక్ష్యం చేసినందుకు సస్పెన్షన్ చేయడం జరిగిందని తెలిపారు.

హెచ్ఎల్‌సి ఆధునీకరణ చేయాలి

- హంద్రీనీవా కాలువకు సమాంతర కాలువ నిర్మాణం ఆపాలి

- సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్

సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్

శింగనమల టౌన్, జూన్ 3 ప్రభాతవార్త

తుంగభద్ర ఎగువ కాలువ ఆధునీకరణ చేయాలని, హంద్రీనీవా కాలువ వెడల్పు, మరొక సమాంతర కాలువ నిర్మాణాలను ఆపాలని సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ పేర్కొన్నారు. శనివారం సీపీఐ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం జిల్లాకేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో,జిల్లా రైతు సంఘం జిల్లాప్రధాన కార్యదర్శి డి.చిన్నప్ప యాదవ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్, జిల్లా సహాయ కార్యదర్శి నారాయణస్వామి, నియోజకవర్గ వర్గ కార్యదర్శి పి.నారాయణ స్వామిలు మాట్లాడుతూ.. పంట నష్ట పరిహారం, గిట్టుబాటు ధరలు, పంట రుణాలు ప్రకటించాలని వీటి సాధన కొరకు జూన్ 10 నుంచి 20 వరకు రైతు గర్జన, ప్రచార జాతలు నిర్వహిస్తున్నట్లు, ఈ నెల 10వ తేదిన బొమ్మనహాళ్, రెండవ జాత కూడేరు నుంచి, మూడవ జాత బుక్కరాయ సముద్రం నుంచి ప్రారంభం అవుతాయన్నారు. అనంతపురం జిల్లాలోని రైతుకలు తాగునీటి కష్టాలు, ప్రకృతి వైపరీత్యాల వల్ల రైతులు అష్టకష్టాలు పడుతున్నారని, రైతుల పట్ల ప్రభుత్వ తీరు అద్వానంగా ఉందన్నారు. అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులు ఆత్మహత్యలు చేసుకోక మునుపే వారిని ఆదుకోవాలని కరపత్రాల ద్వారా తెలియజేస్తామని, శింగనమల, తాడిపత్రి నియోజకవర్గాలతోపాటు జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రచార జాతలు జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి రామాంజినేయులు, ఉట్లూరు పెద్దయ్య, రైతు సంఘం ఉపాధ్యక్షులు బండి రామకృష్ణ, సహాయ కార్యదర్శి మధుయాదవ్, రాము, నేసే మధు, వెంకటరెడ్డి, శేఖర్, శీన, రాజు, వెంకట్, పెద్దన్న, రమేష్, గంగాధర, రామాంజి, సుధాకర, కర్ణ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్య తలెత్తకుండా చర్యలు

చిన్నంపల్లి గ్రామ సర్పంచ్ శివశంకర్

అనంతపురం రూరల్,జూన్03ప్రభాతవార్త:

నూతన విద్యుత్ పోల్స్‌ను ఏర్పాటు చేయిస్తున్న సర్పంచ్ శివశంకర్

అనంత రూరల్ మండలం చిన్నంపల్లి పంచాయితీలోని ప్రజలు ఎవరు విద్యుత్ సమస్యతో ఇబ్బందులు పడకుడదనే ఉద్యశ్యంతో తగు చర్యలు తీసుకుంటున్నమని సర్పంచ్ శివశంకర్ తెలిపారు. రెండురోజులు క్రితం కురిసిన వర్షానికి చిన్నంపల్లి పంచాయితీలో దెబ్బతిన్న విద్యుత్ పోల్స్ పడిపోవడంతో గ్రామంలో విద్యుత్‌కు అంతరాయం కలిగి నీటీ పరఫరా లేక ప్రజలు ఇబ్బందులు పడుతుండంతో పడిపోయిన విద్యుత్ పోల్స్ స్థలంలో గ్రామ ప్రజలు,విద్యుత్‌శాఖ సిబ్బంది సహకారంతో నూతన విద్యుత్ పోల్స్‌ను ఏర్పాటు చేసి వాటీకి విద్యుత్ మరమత్తు పనులు చేయించి గ్రామ ప్రజలకు విద్యుత్ సమస్య లేకుండా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్మికులు,విద్యుత్‌శాఖ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ ఎంపిటిసి గువ్వల రమణారెడ్డి పుట్టీనరోజు వేడుకలు

మాజీ ఎంపిటిసి గువ్వల రమణారెడ్డి కుటుంబ సభ్

04ATP13_04ATP13.qxd 03-06-2023 PM 11:00 Page 1

మూలన మూలుగుతున్నాయి..!

అలంకారప్రాయంగా ఆరోగ్యమిత్ర కేంద్రం,వినియోగానికి నోచుకోని మంచినీటి యంత్రం,పనిచేసేవారి వివరాలు ఇంకా తేలలేదేమో..!

తాడిపత్రి, జూన్3,ప్రభాతవార్త: యాడికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. మండల కేంద్రంలోనున్న ఈ పీహెచ్‌సీలో ఆరోగ్య మిత్ర కేంద్రం ఏర్పాటు చేసినప్పటికీ ఇక్కడ బాధితులకు సలహాలు, సూచనలిచ్చే సిబ్బంది లేక రోగులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఏ జబ్బుకు ఎక్కడ, ఎటువంటి ఆరోగ్యశ్రీ సేవలు అందుతా యో తెలుసుకోవాలంటే రోగులకు, సంబంధికులకు అయోమయ పరిస్థితి ఎదురవుతోంది. అలంకారప్రాయం గా మారిన ఆరోగ్య మిత్ర కేంద్రాన్ని చూసి జనం పెదవి విరుస్తున్నారు. ఇక ఆసుపత్రికి వచ్చే రోగులకు మంచి నీటి సౌకర్యంకూడా లేకపోవడం ఇబ్బందికరంగా మారిం ది. రక్షిత నీటినిసరఫరాచేసే స్వచ్ఛందసంస్థ చేతులెత్తే యడం, మంచినీటిని అందించే యంత్రం మరమ్మతుకు గురవడంతో తాగునీటి సమస్య తలెత్తుతోంది. నీటి సరఫరా బిల్లు రూ.25 వేలు దాటడంతో రోజుకు ఆరు డబ్బాల నీరు సరఫరా అయ్యే చోట ఒక డబ్బా మాత్రమే దర్శనమిస్తోంది. ఇక ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎవరెవరు విధులు నిర్వహిస్తున్నారో తెలిపే సూచికను పూరించకనే ఒక గదిలో మూలన పడేశారు. యాడికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇలా రోగులకు అవసర మైన సేవలందించేపరికరాలు మూలన మూలుగు తున్నా యి. ఇటీవల జిల్లా ఆరోగ్య వైద్యాధికారి పీహెచ్‌సీకి వచ్చినప్పటికీ వీటిపై దృష్టిసారించకపోవడం గమనార్హం.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

అనంతపురం, జూన్ 3 ప్రభాతవార్త బ్యూరో

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అనంతపురం పార్లమెంట్ సభ్యులు తలారి రంగయ్య పంపిణీ చేశారు. తాడిపత్రి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని తబజుల గ్రామానికి చెందిన పాపక్క నాగలక్ష్మికి 1,20,000ల రూపాయలు మంజూరైంది. ఈ సహాయ నిధి (సిఎంఆర్ఎఫ్) చెక్కును క్యాంపు కార్యాలయంలో అనంతపురం పార్లమెంట్ సభ్యులు లబ్దిదారుకి అందజేశారు.

చెక్కులను అందజేస్తున్న ఎంపి తలారి రంగయ్య

యువగళం పాదయాత్రకు సంఘీభావం తెలిపిన జె.సి

తాడిపత్రిఅర్బన్, జూన్ 3 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు తాడిపత్రి మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా నారా లోకేష్ కాసేపు జె.సి ప్రభాకర్‌రెడ్డితో ముచ్చటించారు. అదేవిధంగా జె.సి అశ్మిత్‌రెడ్డి నారా లోకేష్ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. జె.సి ప్రభాకర్‌రెడ్డిని ఉద్దేశించి నారా లోకేష్ మాట్లాడుతూ వచ్చేది మన ప్రభుత్వమేనని తాడిపత్రి నియోజకవర్గంలో మీ కష్టం వృధా పోదని నారా లోకేష్ వారికి తెలియచేశారు.

నారా లోకేష్‌ను కలిసిన జె.సి ప్రభాకర్‌రెడ్డి, జె.సి అశ్మిత్‌రెడ్డిలు

జగనన్న పథకాలను కాపీ కొడుతున్న చంద్రబాబు

- ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

సంక్షేమ పథకాలగురించి అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే పద్మావతి

బుక్కరాయసముద్రం జూన్ 4 ప్రభాతవార్త

ఇన్నాళ్లూ మన జగనన్న సంక్షేమ పథకాలను తిట్టిన చంద్రబాబు మళ్లీ అవే పథకాలను కాపీ కొట్టి జనం ముందుకు మ్యానిఫెస్టోఅంటూ తీసుకొచ్చారని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అన్నారు. శనివారం బుక్కరాయస ముద్రం మండల పరిదిలోని ఏడావులపర్తి,ఓబుళాపురం గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగ గ్రామాల్లో ప్రతి ఇంటికి తిరిగి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగ వారు మాట్లడు తూ పేదప్రజలకి సంక్షేమపథకాల పేరుతో పప్పు బెళ్లాల్లా డబ్బులు పంచి పెట్టేస్తున్నాడని ఇన్నాళ్లూ ఏడ్చిన చంద్రబాబు మిరిప్పుడెందుకు అవే ఇస్తానని చెబుతు న్నాడని ప్రశ్నించారు. ఆరోజు రాష్ట్రం అప్పులపాలై పోతోందని గగ్గోలు పెట్టినవాడు ఈ రోజు అవే పథకాలు తనూఇస్తానని తిరుగుతు న్నాడు. ఆ రోజు చంద్రబాబునాయుడు చెప్పిన వన్నీ శుద్ధ అబద్దాలని తేలిపోయిందన్నారు. ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజా ప్రతినిధులు ప్రజల్లోకి వెళ్లి వివరించటం ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకొనుటకు వారదిగా ఈ కార్యక్రమం ఉందన్నారు. అనంతరం బుక్కరాయసముద్రం మండలంలో 8,710 మంది రైతులకు రైతుభరోసా సాయం అందిన సందర్భంగ గ్రామంలో రైతులు ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మ్మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు మండల ఇన్‌చార్జి ఆలూరి రమణరెడ్డి,ఎంపిపి సునీత,జడ్పిటీసీ నీలం భాస్కర్,బుక్కరాయసముద్రం సర్పంచు పార్వతి,జెసీఎస్ మండల కీన్వనర్ పసులూరు బయపరెడ్డి,అంకేనరేష్,పూలనారాయణస్వామి,కాలవ నారాయణస్వామి,వైస్ఎంపీపీలు రామ్‌గోపాల్,సాకే లక్ష్మినారాయణ,తహశీల్దార్ రమాదేవి,ఎంపిడిఒ విజయభాస్కర్, వ్యవసాయశాఖ అదికారి శ్యామ్‌సుందర్‌రెడ్డి,హౌసింగ్ ఎఇ రాజశేఖర్‌రెడ్డి,వైసీపి నాయకులు ప్రవీన్‌కుమార్‌రెడ్డి తో పాటు నాయకులు కార్యకర్తలు వివిదశాఖల అదికారులు తదితిరులు పాల్గొన్నారు.

రైఫిల్ షూటింగ్‌లో ప్రావీణ్యం కల్పించడం అభినందనీయం

- జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ

అనంతపురం సిటీ, జూన్ 3 ప్రభాతవార్త

రైఫల్ షూటింగ్ క్రీడల్లో జిల్లాకు చెందిన క్రీడాకారులు ప్రావీణ్యం క నపరుస్తుండటం అభినందనీయమని జడ్పి చైర్మన్ బోయగిరిజమ్మ పేర్కొన్నారు. ఇటీవల రెండు రోజులపాటు జిల్లా కేంద్రంలో రైఫిల్ అసోషియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆద్వర్యంలో నిర్వహించిన షూటింగ్ పోటీలలో నగరానికి చెందిన ముగ్గురు క్రీడాకారులు ప్రతిభ కనబర్చారు. జిల్లాకు చెందిన ఆర్యన్ షూటింగ్ స్పోర్ట్స్ అకాడమికి చెందిన మాస్టర్ పైరవి, మాస్టర్ అజయ్, కుమారి చైత్రలు పథకాలను సాధించారు. వారిని జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ సోమవారం తన ఛాంబర్‌లో ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో క్రీడాకారులతోపాటు కోచ్‌లు శ్రీకాంత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారిని అభినందిస్తున్న జడ్పి చైర్మన్ గిరిజమ్మ

శంకరనారాయణ దమ్ముంటే పోలీసులు లేకుండా నియోజకవర్గంలో తిరగగలవా

- జ్యుడిసియల్ ఎంక్వయిరీకి నువ్వు సిద్దమా శంకర నారాయణ
- నాకు వచ్చిన ఆఫర్ వద్దంటేనే నీకు టికెట్ వచ్చింది
- మాజీ ఏంపి నిమ్మల క్రిష్టప్ప

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఏంపి నిమ్మల

గోరంట్ల,జూన్ 3,ప్రభాతవార్త: నా 40 ఏళ్ళ చరిత్రలోనే ఇంతవరకు ఏ అవినీతి ఆరోపణలు లేకుండా ప్రజా సంక్షేమానికి కృషి చేశానని మాజీ ఏంపి నిమ్మల క్రిష్టప్ప,ఎమ్మెల్యే శంకర నారాయణపై విరుచకపడ్డారు.పట్టణ ంలో మాజీ ఏంపి నిమ్మల క్రిష్టప్ప నివాసంలో శనివారం ఏర్పాటు చేసిన పత్రికా సమివేశంలో ఆయన మాట్లాడుతూ శుక్రవారం పత్రికా సమావేశంలో ఎమ్మెల్యే శంకర నారాయణ నాపై చేసిన ఆరోపణలను నిరూపించాలని మీ పార్టీలోకి వస్తే 10 కోట్లు ఇస్తామన్నారు.చీ పో అన్నానని ప్రాణం ఉన్నంత వరకు టీడీపీలోనే ఉంటానని,నేనే పంచె ఎత్తుకొని పరిగుత్తాను అన్నావు,నీ పార్టీ వాళ్లే నిన్ను సోమందేపల్లి మండలం ఈదులబలాపురం,గోరంట్ల మండలం భుగానపల్లి గ్రామాల్లో పరిగెత్తించింది నిజం కాదా,నా నాలుక కోస్తానన్నావు,నాకు కాదు ప్రజలే నీ నాలుక కొస్తారని,నేను వ్యాపారాలు నిలిపేసి 25 ఏళ్లు గడిచాయని ఎక్కడ అక్రమ వ్యాపారాలు చేసానే నిరూపించాలని,40 ఏళ్ళ నా చరిత్రకు 4 ఏళ్ళ నీ చరిత్రపై జ్యూడీషియల్ ఎంక్వయిరీకి సిద్దమా,నియోజకవర్గంలో పోలీసులు లేకుండా తిరగలేనీ పరిస్థితి నీది అని అన్నారు.నేను ఏదైనా ఒక్క అవినీతి పాల్పడినట్లు నిరూపిస్తే రాజకీయాల నుండి పూర్తిగా తొలగిపోతానని,నువ్వు,నీ తమ్ముడు ఎకరాకు 10 లక్షలు తీసు కొని అక్రమ సంపాధన చేసింది ప్రజలందరికి తులుసు శంకర నారాయణ,ఆదేవిధంగా మీ పార్టీ వాళ్ళను బినామిలుగా పేట్టుకొని మండలంలోని డీ పట్టా భూములను కబ్జా చేశారన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ కక్కల రఘునాథ్‌రెడ్డి,నిమ్మల శ్రీధర్,హంపయ్య,నరసింహులు,మాజీ స్టోర్ డిలర్ నరసింహులు,సుబ్బు తదితరులు పాల్లొన్నారు.

రాగి విస్తీర్ణంపై అవగాహన సదస్సు

- ముఖ్య అతిథులుగా జాయింట్ కలెక్టర్, జెడి

సదస్సులో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ చేతన్

అగళి, జూన్ 03 ప్రభాతవార్త

మండల పరిధిలోని పి.బ్యాడిగెర గ్రామంలో రాగిపంట విస్తీర్ణంపై అవగా హన సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా జాయింట్ కలెక్టర్ చేతన్ , వ్యవసాయ శాఖ జెడి సుబ్బారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా కేతన్‌గార్గ్ మాట్లాడుతూ.. ఇప్పుడు జిల్లాలో రాగిసాగు, కేవలం 5,500 ఎకరాల్లో ఉందని, దీనిని నాలుగింతలు పెంచాలని రాగి సాగుకు 50 శాతం సబ్సిడితో రైతులకు విత్తనాలను అందజేస్తారని దీనిని సద్వినియోగం చేసుకుని రైతులు మంచి దిగుబడి సాధిస్తే రాగి పంటను ప్రభుత్వమే మంచి ధరలకు కొనుగోలు చేస్తుందన్నారు. అదే విధంగా జాయింట్ డైరెక్టర్ సుబ్బారావు మాట్లాడుతూ.. చిరుధాన్యాల సాగుకు రైతులు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అన్ని మండలాల్లో కూడా ఈ చిరుధాన్యాలు రాగి పంట సాగుపై అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. కొత్తరకం రాగి వంగడాలను కూడా రైతులకు అందజేస్తామని తెలిపారు. కర్ణాటక రాష్ట్రంలో ఎఫ్‌పి షాపుల ద్వారా రైతులకు రాగులు అందిస్తున్నారని, అదే విధంగా ఏపిలో కూడా ప్రారంభిస్తారని తెలిపారు. విఎల్-376 రకం, విఎల్ 352, ఇంద్రావతి, వేదావతి లాంటి కొత్త రాగి విత్తనాలను రైతులకు అందజేస్తామన్నారు. నాలుగు కేజీల మినీ కిట్‌ను ఆర్‌బికెల ద్వారా వ్యవసాయ శాఖ అందజేస్తుందన్నారు. మొత్తం మీద రాగి పంట సాగు పెరుగుదలకు అందరూ సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తహశ్శల్దారు జీలాని, సౌర సరఫరాల శాఖ డిఎం అశ్వర్థనారాయణ నాయక్, ఏడి కృష్ణమీనన్, ఏఓ శేఖర్‌నాయక్, పంచాయితీ కార్యదర్శి ఫణిరాజ్, ఆర్ఐ గుర్రన్న, విఆర్ఓలు హాజరయ్యారు. ఎంపిటిసి సురేష్ కూడా పాల్గొన్నారు.

అభివృద్ధి చూసి ఓర్వలేకే ప్రభాకర్‌చౌదరి అసత్యాలు

- నగర మేయర్ మహ్మద్ వసీం

రోడ్లను పరిశీలిస్తున్న మేయర్ తదితరులు

అనంతపురం, జూన్ 3 ప్రభాతవార్త

అనంతపురం నగరంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో అర్బన్‌ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి చేస్తున్న అభివృద్ధి చూసి ఓర్వలేక ప్రభాకర్ చౌదరి పదేపదే అవే అసత్యాలు ప్రచారం చేస్తున్నారని నగర మేయర్ మహ్మద్ వసీం పేర్కొన్నారు. గనరంలోని లక్ష్మినగర్ నాగల కట్ట వద్ద రూ.1.41 కోట్లతో చేపడుతున్న బిటి రోడ్డు పనులకు శనివారం నగర మేయర్ మహ్మద్ వసీం కమిషనర్ రమణారెడ్డిలు కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గతంలో ఎన్నడూ లేని విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి కృషితో నగరంలో రూ.800 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. ప్రధాన రహదారులతోపాటు అంతర్గత రహదారులు, డ్రైనేజీలు, కల్వర్టులు, అభివృద్ధికి పెద్ద పీట వేస్తున్నామని పేర్కొన్నారు. అంతేకాకుండా నగర చరిత్రలోనే తొలిసారిగా అర్బన్ ఎ మ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి కృషితో నగర అభివృద్ధి కసం స్పెషల్ గ్రాంట్ 25 కోట్లు ముఖ్యమంత్రి మంజూరు చేశారని ఇప్పటికే స్పెషల్ గ్రాంట్ 25 కోట్లు పనులకు టెండర్లప్రక్రియ పూర్తి అయిందని త్వరితగతిన పనులు పూర్తి చేస్తామని ఆయన తెలిపారు. విలేకర్ల సమావేశం పెట్టిన ప్రతిసారి అరిగిపోయిన రీలు వేస్తున్నారే తప్ప గత నాలుగేళ్లలో వైసీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చెబితే ప్రజలతోపాటు నీకు కూడా ఉపయోగకరంగా ఉంటుందని గుర్తు చేశారు. మున్సిపల్ చైర్మన్‌గా, ఎమ్మెల్యేగా ఏదైనా అభివృద్ధి చేసిన దాన్ని చేశానని చెబితే ప్రజలు నమ్ముతారని చేయనివి కూడా తానే చేశానని నేనే తెచ్చానని చెప్పుకుంటే ప్రజలు నమ్ముతారు. కార్యక్రమంలో నాయకులు చింతకుంట మధు, ఖాజా, ఏ1 రఫి, హిదాయతుల్లా, డీలు చంద్రశేఖర్, రాంప్రసాద్‌రెడ్డి, ఏఈ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి మహా కుంభాభిషేకంలో పాల్గొన్న ఎమ్మెల్యే తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి



పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, ఎమ్మెల్యేను సత్కరిస్తున్న దృశ్యం

అనంతపురం, జూన్ 03 ప్రభాతవార్త బ్యూరో

ఆత్మకూరులో శ్రీకాశీ విశ్వనాథ హనుమత్సహిత సీతారామ లక్ష్మణ స్వామి వార్ల సహిత శ్రీ మత్స్యకా పరమేశ్వరి అమ్మవారి స్వర్ణోత్సవం సందర్భంగా నిర్వహించిన మహా కుంభాభిషేకంలో శనివారం రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహాగణపతి, నవగ్రహ పున:ప్రతిష్ట, చతుషష్టి కలార్చన కార్యక్రమం ఘనంగా జరిగింది. రాప్తాడు మండలం యం.కృష్ణాపురం గ్రామంలో సీతారామ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు, ఎంపిపి, జడ్పిటిసి, వైస్ ఎంపిపి, ఎంపిటిసిలు, సర్పంచులు, చైర్మన్లు, మ ండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

తనకల్లు, జూన్ 3, ప్రభాతవార్త: మండల పరిధిలోని కన సానివారిపల్లి నందు నూతనం గా నిర్మించిన శ్రీధనకొండ గంగమ్మ దేవస్థానం విగ్రహ ప్రతిష్టలో కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి పాల్గొ న్నారు. ఎమ్మెల్యేకు ఆలయ కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే సిద్దారెడ్డి రూ. 100116 రూపాయలు విరాళం అందజేశారు. అమ్మవారికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి రాష్ట్ర ప్రజలంతా ఆయురారోగ్యాలతో పాడిపంటలతో, సుఖసం తోషాలతో జీవించాలని కోరుకున్నానన్నారు. అమ్మవారి చల్లని దీవెనలు ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డిపై ఉండాలని, వారు ప్రజలకు మేలు చేసే మరిన్ని మంచి కార్యక్రమాలు చేపట్టే విధంగా అమ్మవారి దీవెనలు ఎల్లవేళలా ఉండాలని మనస్పూర్తిగా కోరుకున్నారు. పురాతనమైన ధనకొండ గంగమ్మ దేవస్థానం నిర్మాణంలో మరియు విగ్రహప్రతిష్ట కార్యక్రమంలో ముందుండి అన్ని కార్యక్రమాలను చూసుకున్న ఎంజిరెడ్డిని ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, వైసిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సిద్దారెడ్డిని ఘనంగా స్వాగతం పలుకుతున్న గ్రామ ప్రజలు

ప్రజా సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యం- ఎమ్మెల్యే

గడప గడప కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

ధర్మవరం,జూన్ 3,ప్రభాతవార్త: ప్రజా సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యము యేక్క లక్ష్యమని,అందుకే గడప గడపకు అనే కార్యక్రమాన్ని చేపట్టం జరిగిందని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు.ఈ సందర్భంగా శనివారం 8వ వార్డు కేశవ్ నగర్‌లో ఎమ్మెల్యే గడప గడపకు కార్యక్రమాన్ని నిర్వహించారు.వార్డు ప్రజలు కూడా ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు.ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుకున్నారు. తోలుత సీసీ రోడ్లు 20 లక్షలతో నిర్మాణ కార్యక్ర మానికి ఎమ్మెల్యే భూమి పూజ నిర్వహించారు. తదుపరి ఇళ్ల మద్య ఉన్న కాలువలు,డ్రైనేజీలను పరిశీలించారు.మరోచోట కాలువలు శుభ్రంచేయ కపోవడంతో సానిటరి ఇన్స్పెక్టర్ ద్వారా అప్పటికప్పుడే కాలవలో గల చత్తచెదారాన్ని తోలగించి శుభ్రం చేయించారు.కాలువలు,డ్రైనేజీలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసు కొవాలని సానిటరీ ఇన్స్పెక్టర్ మహబూబ్ భాషాకు సూచించారు.వార్డు ప్రజలు తమ వార్డుకు తగిన రోడ్లతో పాటు మరిన్ని కాలువలను నిర్మాణం చేయాలని కోరారు.స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ నిధులతో దశల వారిగా అన్ని వార్డులలో కాలువ నిర్మాణము,రోడ్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తాత్కాలిక మున్సిపల్ చైర్మన్ భాగ్యలక్ష్మి,8వ వార్డు కౌన్సిలర్ బ్రహ్మయ్య ఆచారి,ఇతర కౌన్సిలర్లు,మాసపల్లి సాయి కుమార్,కేతా లోకేష్,నీలూరి వెంకటరాముడు,వార్డు ఇంచార్జ్‌లు కత్తె పెద్దన్న,ఉడుముల రామచంద్ర,మున్సిపల్ డిఈ వన్నూరప్ప,ఏఈ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

రాజకీయపరమైన కార్యక్రమాలే కాకుండా సేవా కార్యక్రమాలు చేపట్టండి

- టిడిపి శ్రేణులకు మాజీ మంత్రి రిటాల సునీత పిలుపు - పలు సేవా కార్యక్రమాలలో పాల్గొన్న మాజీ మంత్రి

మాజీమంత్రి పరిటాల సునీతకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న బర్త్‌డే బాయ్ తాళ్లూరి సతీష్,

బత్తలపల్లి, జూన్ 1 ప్రభాతవార్త

టిడిపి శ్రేణులు కేవలం రాజకీయ పరమై న కార్యక్రమాలే కాకుండా సేవా కార్యక్ర మాలు చేపట్టినపుడే ప్రజలలో మంచిపేరు వస్తుందని మాజీమంత్రి పరిటాల సునీత పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శనివారం గంటాపురం గ్రామానికి చెందిన టిడిపి యువనాయకుడు తాళ్లూరు సతీష్ పుట్టిన రోజు సందర్భంగా మండలకేంద్రంలో పెద్ద ఎత్తున చేపట్టిన పలు సేవా కార్యక్రమాల లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిడిపి పార్టీ కార్యాలయంలో దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్, దివంగత మాజీమంత్రి పరిటాల రవీంద్ర చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆర్డీటి కార్యాలయం దగ్గర ఏర్పాటు చేసిన అన్నధాన కార్యక్రమంలో పాల్గొని రోగులకు, వారి బంధువులకు అన్నధానం చేశారు. అనంతరం గుండా కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన రక్తధాన శిభిరాన్ని ప్రారంభించి రక్తధాతలకు ప్రశంసాపత్రాలు అందజేశారు. అక్కడ ఏర్పాటు చేసిన అన్నధాన శిభిరాన్ని ప్రారంభించి వారితో పాటు భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేవలం రాజకీయ పరమైన కార్యక్రమాలే కాకుండా ఇటువంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. ముఖ్యంగా రోడ్డు ప్రమాదాలకు గురైన క్షతగాత్రులతో పాటు ఇతర సమయాల్లో రక్తం ఎక్కువగా అవసరం వుందని, దీనిని దృష్టిలో పెట్టుకుని యువకులు రక్తధానం ఎక్కువగా చేయాలన్నారు. ఇటువంటి సందర్భాలలో ఖచ్చితంగా రక్తధాన శిభిరాలు ఏర్పాటు చేయాలన్నారు. అంతకు ముందు మండల కేంద్రానికి వచ్చిన మాజీమంత్రికి పార్టీ నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. పూలమాలతో స్వాగతించారు. నేటి సేవా కార్యక్రమాలకు ఆధ్యుడైన తాళ్లూరి సతీష్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు దీవెనలు అందించారు. సేవ కార్యక్రమాలు ఏర్పాటు చేయడం పట్ల అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గోనుగుంట్ల విజయకుమార్, మండల కన్వీనర్ నారాయణరెడ్డి, చల్లా శ్రీనివాసులు, తాళ్లూరి శ్రీనివాసులు, గంటాపురం జగ్గు(అప్పస్వామి), ప్రభాకర్‌రెడ్డి, జక్కంపూటి నాగభూషణ తదితరులు పాల్గొన్నారు.

రక్తధాతలకు ప్రశంసాపత్రం అందజేస్తున్న పరిటాల సునీత